వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 2, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## సర్కారు బడులకు సకల వసతుల ఏర్పాటు


మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..



# పదోన్నతుల కోసం పోరాటం

- లాంగ్వేజి పండిట్స్ సహాయ నిరాకరణ
- 9, 10 తరగతులకు భోధన నిలిపివేత
- పదోన్నతులు కల్పించాలని డిమాండ్

2 లో..

**నడిగూడెం, ప్రభాతవార్త :** లాంగ్వేజి పండిట్‌లు ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పోరు సాగిస్తున్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదు. ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం జీవోలు జారీ చేస్తుందే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. పదోన్నతులు ఇస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పడల్లా తమ సమస్య కూడా పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో లాంగ్వేజి పండిట్స్ తిరిగి ఆందోళనకు దిగారు.

రాష్ట్రంలో తెలుగు, హిందీ, ఉర్దూ దేశీయ భాషలను భోదించే ఉపాధ్యాయుల పదోన్నతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రస్తుతం రాష్ట్రంలో 12 వేల మంది భాషా పండిట్‌లు, పిఇటిలు ఉన్నట్లు సమాచారం. 2017 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ భాషా పండితులకు పదోన్నతులకు కల్పిస్తామని హామీ ఇవ్వగా నేటికీ కార్యరూపం దాల్చలేదు. భాషా పండితుల విద్యార్హతల్లో కూడా ఎలాంటి తేడా లేదు. డిగ్రీతో పాటు ఎంఫిల్, పిహెచ్‌డి కూడా పూర్తి చేసిన భాషా పండితులు ఉన్నారు. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు,

## వైభవంగా మండిమెలిగే పండుగ

- మునేందర్ ఇంటి నుండి గుడికి చేరిన దేవత సామాగ్రి
- పొలిమేరల్లో బూరక చెట్టుకు పూజలు
- అందరూ చల్లంగుండాలని దేవతలకు పూజలు
- మాజీ ఎమ్మెల్యే ఇంటి నుండి ఆవుదూడ మొక్కులు



**తాడ్వాయి, ప్రభాతవార్త :** మినీ మేడారం జాతరను పురస్కరించుకుని బుధవారం రోజున మండిమెలిగే పండుగను వైభవంగా నిర్వహించారు. సమ్మక్క పూజారులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు సమ్మక్క పూజారి మునేందర్ ఇంటి నుండి దేవత సామాగ్రిని తీసుకెళ్ళి డోలు, వాయిద్యాలతో సమ్మక్క గుడికి చేర్చారు. దూప దీప నైవేద్యాలు సమర్పించారు. సమ్మక్క పూజారి లక్ష్మణ్‌రావు ఇంటి నుండి మామిడి తోరణాలను అలంకరించి డోలు, వాయిద్యాలతో గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ఎదుట గ్రామ పొలిమేరల్లో ధ్వజస్తంభాలను ఎత్తి పూజలు చేసి సారను ఆరబోశారు.



2 లో..

## జన బలం, ఓటు బలం మనదే.. లేనిది అధికార బలమే

**ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్**
దేశంలో 60శాతం బీసీలు ఉన్నా, అధికారం మాత్రం అగ్రకులాల చేతిలోనే ఉందని అందుకు మనమే కారణమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు జూజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.


బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూజుల

2లో..

## అమ్మవార్ల సేవలో సత్యవతి రాథోడ్



16లో..

- గిరిజన ప్రజలతో మమేకమై నేలపై కూర్చుని వారి సమస్యలు విన్న మంత్రి
- రూ. 19.5 కోట్లతో చిన్నబోయినపల్లి నుంచి ఐలాపురం వరకు రోడ్డు నిర్మాణ పనులు
- కొండాయి గోవిందరాజు ఆలయ షెడ్ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు
- మల్యాల టూ మేడారం వెళ్లే రోడ్డుకు రూ.10 లక్షలు మంజూరు చేసిన మంత్రి

**ఏటూర్‌నాగారం,ప్రభాతవార్త:** రాష్ట్ర గిరిజన స్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవాతి రాథోడ్ బుధవారం ఏటూర్‌నాగారం మండలలోని దొడ్లలో వేంచేసి వున్న శ్రీ సారలమ్మ అమ్మవారిని, కొండాయిలో వేంచేసి ఉన్న

## మినీ మేడారం జాతర
# అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** కోట్లాది మంది భక్తులకు ఇలవేల్పుగా మారిన సమ్మక్క సారలమ్మ దేవతల మొక్కులను చెల్లించేవిధంగా భక్తులు మినీ మేడారం జాతరకు వచ్చారు. సమ్మక్క సారలమ్మ దేవతల మొక్కులను చెల్లించారు.



2లో..

- మినీ జాతర అభివృద్ధికి దోహదపడే విధంగా పనులు
- ఆయా శాఖల అధికారులు పనులను పటిష్టంగా చేయాలి
- జాతర ముగిసే వరకు అధికారులు అందుబాటులో ఉండాలి
- పనులు ఐటిడిఏ పీవో పర్యవేక్షిస్తారు
- పనుల నాణ్యత ఆయా శాఖల అధికారులు చూడాలని కలెక్టర్ ఆదేశాలు
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఆదేశాలు

## జనబలం ఓటుబలం మనదే లేనిది అధికారబలమే

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు ఐకమత్యమే ఏకైక మార్గమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మంగళవారం రాత్రి 8గంటలకు జిల్లా కేంద్రంలోని గంగపుత్రభవన్‌లో బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నేటికి బీసీ జనాబాఎంతో చెప్పడం లేదని కాని ఎస్సి, ఎస్టీ జనాబా లెక్కలు ఉండటంతో వారికి రిజర్వేషన్ శాతంలో ఇబ్బందిలేదని, ఎటువచ్చి బీసీలకే ముప్పువచ్చిందని ఇప్పటికే అనేక రాష్ట్రాలలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు తీసివేశారని, మధ్యప్రదేశ్ ఒరిస్సాలో లేవని వచ్చేఏడాది తెలంగాణాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ఉండవని 9జిల్లాలో అఊసేలేదని అందుకు పాలకులే కారణమని అదే బీసీలు అధికారంలో ఉంటే ఇంత అన్యాయం జరిగేదా అని ప్రశ్నించాడు. ఏ ప్రాతిపాదికన రిజర్వేషన్లు బీసీలకు కెటాయించాలి అసలు దేశంలో వారి జనాభా ఎంత అనేది తెలిస్తే గదా, రిజర్వేషన్లు కెటాయించేది అని సుప్రీంకోర్టుయే చెప్పిందని అందుకే మనం బీసీ జన గణను చేపట్టాలని డిమాండ్ చేసినా, పాలకులు పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని అధికారపార్టీ మాట్లాడదు ప్రతిపక్షపార్టీలు కూడా మౌనంగానే ఉంటాయి. ఈ విషయంలో ఇద్దరు ఒకే గూటి పక్షులని అందుకే బీసీలం బిగి పిడికిలి బిగించి ఢిల్లీలో రైతులు రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే దాక దాదాపు సంవత్సరం పాటు పట్టుదలతో ఆందోళనలు చెయ్యడంతో కేంద్రప్రభుత్వం దిగివచ్చిపార్లమెంటులో రైతు వ్యతిరేక చట్టాలను ఉప సంహరించుకుందని అట్లనే బీసీలం ఏకతాటిపైకి వచ్చి మన మెంతో మన రిజర్వేషన్లు అంతే ఉండాలని, అవ్వి తేలాలి అంటే ముందుగా బీసీ జనగణను చేపట్టేవిధంగా పాలకులపై వత్తిడి తేవాలనిఅన్నారు. ప్రభుత్వాలు దిగిరావాలి అంటే రైతులు చేపట్టిన ఉద్యమతరహాలోనే ఉద్యమించాలని కోరారు. కేవలం 10శాతం కూడాలేని అగ్రకులాలు అధికారంలో ఉంటూ 90శాతంగా ఉన్న ఎస్‌సి,ఎస్టీ ,బీసీలపై పెత్తనం చేస్తున్నారని, వాస్తవమైతే అధికారంలో ఉండాల్సింది బీసీలు సియం పదవి బీసీలఆదీనంలో ఉండాలి. కాని మనలోఉన్న అనైక్యతయే అగ్రకులాలకు వరంగా మారిందని ఇది మారాలి అంటే మనం కలవాలి.పాలకులుగా మారాలి అప్పుడే దేశంలో అందరికి సమన్యాయం జరుతుందని చెప్పారు.ఇటీవల జరిగిన మునుగోడులో 60శాతం బీసీలే



ఉన్నా అగ్రకులాలవారికే ఇచ్చారని మనం ఆలోచించాలని కోరారు.ప్రభుత్వం ఇచ్చే అసరా వితంతు పెన్షన్లలో 50శాతం గా బీసీ మహిళలే ఉన్నారని అందుకు మద్యంకు అలవాటు పడి చిన్న వయస్సులోనే నిండు ప్రాణాలు పోగొట్టుకోవడం వల్ల అనేకమంది వితంతులుగా మారుతున్నారని పాలకులు కావాలనే మనబీసీలను మద్యంకు బానిసలుగా చేస్తున్నారని దీంతో మన హక్కులను మనం ప్రశ్నించకుండా చేస్తున్న అగ్రకుల పాలకుల విషయంలో మనవాళ్లను చైతన్యవంతంగా చెయ్యాల్సిన బాధ్యత మనపైననే ఉందని అన్నారు.ఎస్టీ,ఎస్‌సి జనాబా ఎంత ఉందో గుర్తించిన ప్రభుత్వాలు బీసీ జనాభాఎంత ఉందో అనేది ఎందుకు గుర్తించడంలేదో అనేదానిపై ఆలోచిస్తే ఇందులో అగ్రకులాలు కుట్ర దాగి ఉందని అందుకే మనం పాలకులను ప్రశ్నించాలని, అప్పై ఉద్యమించి సాదించాలని కోరారు.మనం మోసపోవడమే అవుతుందని దళిత సియం అన్నారు.బీసీ సియం అన్నారు. ఇప్పుడు అ ఊసేతేవడంలేదు కేవలం మనల్ని ఓటుబ్యాంకు గానే చుస్తున్నారని అన్నారు.వాస్తవంగా మనం వెనకబడిన కులాలంకాదని బలమైన కులంగా ఉన్నామని ఎక్కువ జనాబా మనదే, ట్రిలియంట్‌మనమే, బెస్ట్ క్యాస్ట్, బిగ్ క్యాస్ట్ మనమే సైంటిస్టులమనమే మొదటి సైంటిస్టు రజకులని, మొదటి వైద్యులు మంగళిఅని భవనాలు కట్టేది మనమే ధైర్యంగా పోరాడేది మనమే ఇన్ని లక్షణాలు ఉన్నమనమే బలమైన వాళ్లమని అందుకే మనమే పాలకులుగా మారి పాలించాలని అలా జరగాలి అంటే కలిసి నడుం బిగించాలి లక్ష్యంను సాదించాలి.బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో అమరావతి నుండి హైదరాబాద్ వరకు చేపట్టే యాత్రను విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ సభలో బీసీ నేతలు దోలి సత్యనారాయణ, మైసానాగయ్య, దేశబోయిన వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## మినీ మేడారం జాతర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

వరాలిచ్చే తల్లులకు యాటపోతును మొక్కి కానుకలను సమర్పించి మేడారం సమీపంలోని జంపన్నవాగులో స్నానాలు చేసి గద్దెలకు చేరుకుని మొక్కులను సమర్పించారు. మహాజాతర సందర్భంలో మినీ మేడారం జాతరకు రెండు సంవత్సరాల తరువాత జరుగుతున్న మినీ మేడారం జాతరకు వచ్చిన సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ ప్రాంతంలోని భక్తులు చేరుకున్నారు. అంతేకాకుండా పొరుగు రాష్ట్రాల ఉండి వచ్చిన భక్తులందరూ దేవతలకు మొక్కులిచ్చారు. ప్రభుత్వం తరుపున గిరిజన సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మేడారాన్ని సందర్శించి సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఆడబిడ్డలకు చీర సారె సమర్పించారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఆలయ అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, మంత్రి సత్యవతిరాథోడ్‌కు, జిల్లా చైర్మన్ కుసుమ జగదీష్‌కు, గుండాల చైర్మన్ గోవిందనాయక్‌కు, మండల ప్రెసిడెంట్ దండుగల మల్లయ్యకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ .. మినీ జాతర బాగా సాగాలని కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ఆయా శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజేందర్, సిబ్బంది మధు, రాజశేఖర్, వీరన్న, పూజారులు సిద్దబోయిన స్వామి, వసంతరావు, సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

విద్యా మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. స్పందన కొరవడింది. ప్రతిసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు భాషా పండితుల సమస్య తెర మీదకు తెచ్చి ఎన్నికల అనంతరం కనుమరుగు చేస్తున్నారు. ఒకసారి 17, 18 జీవోలు కూడా జారీ చేసి ఎమ్మెల్సీ ఎన్నికలు అవగానే వదిలేశారు. పదోన్నతులకు అర్హత ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. గ్రేడ్-2 భాషా పండితుల జాబ్‌చార్టు ప్రకారం 8వ తరగతి వరకే విద్యాభోదన చేయాలి. అయినప్పటికీ 9, 10 తరగతులకు కూడా భోదిస్తున్నారు. ప్రస్తుతం జారీ చేసిన పదోన్నతుల షెడ్యూల్‌లో వారిని పక్కకు పెట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం భాషా పండితులు సహాయ నిరాకరణ కార్యక్రమం చేపట్టారు. 9, 10 తరగతుల విద్యాబోధన నిలిపివేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయ నిరాకరణ కొనసాగిస్తామని పలువురు భాషా పండితులు పేర్కొన్నారు. వారి ఆందోళన నేపథ్యంలో 2021లో 8630 పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో 2, 3తో పాటు జీవో 110 కూడా జారీ చేసింది. స్కూల్ అసిస్టెంట్ భాషల పోస్టులను భాషా పండితులతోనే భర్తీ చేయాలని సదరు జీవోలో పేర్కొన్నారు. అమలు జరగకపోవడంతో సహాయ నిరాకరణకు దిగారు. ఎన్నాళ్లు గ్రేడ్-2 భాషా పండితులుగానే ఉండాలని ఆవేదన చెంది ఆందోళన బాట పట్టారు. జాబ్‌చార్టు ప్రకారం 6, 7, 8 తరగతులకు మాత్రమే భోదించి 9, 10 తరగతుల భోదన బహిష్కరించేందుకు భాషా పండితుల, పిఇటిల సంయుక్త కార్యచరణ కమిటీ నిర్ణయించింది. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపధ్యంలో విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పందించి భాషా పండితుల సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

కరకగూడెం,ప్రభాతవార్త

రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని క్రీడా కారులకు కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య చేతుల మీదుగా బుధవారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్,పినపాక శాశన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని 16 పంచాయతీలలో



ఉత్సాహవంతులైను క్రీడా కారులను ఎంపిక చేసి వారికి 32 వాలీబాల్స్,నెట్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.అదేవిదంగా ప్రతిభ కనబరిచిన క్రీడ కారులకు బీఆర్ఎస్ ప్రభుత్వ అండగా ఉంటుందన్నారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ ఊకె రామనాథం.చిరుమళ్ల సర్పంచ్ పాయం నర్సింహారావు,రఘునాథపాలెం సర్పంచ్ పోలెబోయిన నర్సింహారావు,కన్నాయిగూడెం సర్పంచ్ భూక్య భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మండిమెలిగే పండుగ

(మొదటి పేజీ తరువాయి..)

అక్కడి నుండి గ్రామంలోని ఊరి చివర ధ్వజస్తంభాలను ఎత్తి పూజలు చేసి సారను ఆరబోశారు. అనంతరం ఊరట్టంలోని మాజీ ఎమ్మెల్యే చెర్ప జోజారావు ఇంటి నుండి సమ్మక్క మొక్కుగా ఆవుదూడను మొక్కులు చెల్లించే ఆనవాయితీ నెలకొంది. ఈ క్రమంలో సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, సత్యనారాయణ ఇంటి ఇలవేల్పుగా ఆవుదూడను మొక్కుకున్నారు. మహా జాతర సందర్భంగా, మినీ జాతర సందర్భంగా ఆవుదూడను సమ్మక్క సారలమ్మకు ఇంటి నుండి మొక్కుకునే ఆనవాయితీ ఉంది. ఈ క్రమంలో ఆ ఆవుదూడను డోలు వాయిద్యాలతో ఊరట్టం నుండి మేడారం వరకు తీసుకు వచ్చి సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించారు. సమ్మక్క సారలమ్మ పూజారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బొగ్గుముతా కార్మికున్ని పరామర్శించిన ప్రభుత్వవిప్ రేగా



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మణుగూరు మండలం శాంతినగర్‌కు చెందినబొగ్గుముతా కార్మికుడు కనుకుర్తి శ్రీను ను బుధవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కత్తి రాము తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్నింటా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం మండలం ముస్లిం మైనార్టీ నాయకులు, మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అనిర్వరకాలుగా కృషిచేస్తుందని, మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మైనార్టీల కోసం రాష్ట్రప్రభుత్వం గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటుచేసిందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా నూతన జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం రాంచందర్‌ను బుధవారం మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మేడారంకు బస్సు సర్వీసు ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:

ఈ నెల 2 నుంచి శ్రీమేడారం సమ్మక్క-సారలమ్మ మినీజాతరకు మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బస్సు సర్వీసులు ప్రారంభించనున్నట్లు డిపోమేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు సురక్షా బస్టాండ్ నుంచి ప్రతీరోజు ఉదయం 8గంటలకు బస్సు బయల్దేరి వెళుతుందన్నారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల భక్తులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని, 30 మంది ప్రయాణికులు ఒక్కచోట ఉన్నట్లయితే అక్కడికే బస్సు సర్వీసును పంపడం జరుగుతుందన్నారు. భక్తులు ఉదయం 8గంటలకు బయల్దేరి వెళ్లి మొక్కులు చెల్లించుకొని తిరిగి అదే బస్సులో వచ్చే విధంగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పూర్తివివరాలకు 7382856660, 7382857393 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**
లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా రాజపేట మండలం సింగారం గ్రామానికిచెందిన గుర్రాల మహేందర్(31) హైదరాబాద్‌లో ఉంటూ కూలిపనిచేసుకుంటుండేవాడని, మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై తన స్నేహితుడిని బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికిచేరుకుని స్నేహితుడిని ఇంటివద్ద వదిలి తిరుగు ప్రయాణంలో మన్‌సాన్‌పల్లి గ్రామ శివారు పరిధిలోకి రాగానే సాల్వాపూర్ నుంచి బచ్చన్నపేటకు ధాన్యం లోడుతో బయలుదేరిన లారీ ద్విచక్రవాహనంను ఢీకొట్టింది. దీంతో మహేందర్‌కు తీవ్రగాయాలు కాగా గమనించిన స్థానికులు 108ద్వారా చేర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. సంఘటనపై ఎస్‌ఐ నవీన్‌కుమార్, అదనపు ఎస్‌ఐ సృజన్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన ఎపి 24టీబీ 9686నంబరుగల లారీని అదుపులోకి తీసుకుని జనగామకు చెందిన లారీ డ్రైవర్ రజాక్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# షర్మిల పాదయాత్రపై బీఆర్ఎస్‌కు ఎలాంటి అభ్యంతరం లేదు



**నెక్కొండ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
షర్మిల పాదయాత్రపైన బీఆర్ఎస్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చని బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగాని సూరన్న అన్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూ 24 గంటలు కుటుంబంతో సహా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న మా నాయకునిపైన నిరాధారమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే షర్మిల పాదయాత్రకు మానిరసన తప్పదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలో ఎవరైనా ప్రజా సమస్యలపై మాట్లాడవచ్చని పాదయాత్రలు కూడా చేయవచ్చు కాని రాజకీయ దారుద్దేశంతో తెలంగాణ అస్థిత్వాన్ని ఉద్యమ నేపథ్యాన్ని ఉద్యమకారులను అవమానించే విధంగా ప్రజా క్షేత్రంలో నిరసనలు తప్పదన్నారు. ఈ సమావేశంలో నెక్కొండ పిఎసిఎస్ ఛైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్,ఆర్ఎస్ జిల్లా నాయకులు చల్ల చెన్నకేశవరెడ్డి, మాజీ పిఎఇసెషన చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి మండల నాయకులు తాటిపెల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కులాలను బీసీ-ఏలో చేర్చడం సరికాదు



**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
తెలంగాణ బీసీ కమీషన్ 26. ఆంధ్ర కులాలను ముదిరాజులను బీసీ-ఏలో చేర్చడాన్ని డాక్టర్ బయ్యా సాంబమూర్తి తీవ్రంగా వ్యతిరేకించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి డివిజన్ అధ్యక్షులు సాంబరాతి మల్లేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కులాలను బీసీ ఏలో చేరిస్తే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాని నిర్మాణం చేస్తామని హెచ్చరించారు. 1972లో బీసీ రిజర్వేషన్‌లో 7 శాతం ఇచ్చారు. కానీ మా జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ పెంచాలని డాక్టర్ బయ్య సాంబమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే బీసీఏ కులాల అభ్యంతరాలు బీసీ కమీషన్‌కు విన్నవించారు. బీసీ కమీషన్ పిలుపు మేరకు మా ఆర్థిక రాజకీయ, సామాజిక పరిస్థితులను తెలియజేస్తామని తెలిపారు. డాక్టర్ మండల సాంబయ్య వాల్మీకి బోయ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రతినిధి మాట్లాడుతూ పక్కనే ఉన్నటువంటి తమళనాడు రాష్ట్రములో 60 శాతం, బీసీ రిజర్వేషన్ అమలు చేస్తుంటే 50 ఏండ్లు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే బీసీ ఏ హక్కులే కనుమరుగయ్యే పరిస్థితి ఆసన్నమైందని డాక్టర్ సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేశ్వర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ముదిరాజులను 26 ఆంధ్ర కులాలను కలిపితే మేము 60లక్షల ఓట్లను కలిగి ఉన్నామని వాటిని ప్రజాస్వామ్య పద్దతి ద్వారానే ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తామని కోటేశ్వర్ అన్నారు. ఈ సమావేశంలో కొల్లూరి లక్ష్మీనారాయణ, కొల్లూరి కట్టయ్యఐలోని శ్రీనివాస్, జీజుల సాగర్, మేదరబోయిన రాంకిషోర్, సన్నల నూతన ప్రసాద్, ములుగు జిల్లా అధ్యక్షులు డోలి శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా ప్రతినిధి కంటెం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**దుగ్గొండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



దళితులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం ఉద్యమించాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా దళితరత్న నమిండ్ల చిన్నస్వామిమాదిగ, నియోజకవర్గ ఇంచార్జి దళిత రత్న వడ్డూరి కుమారస్వామిమాదిగ అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో బుదవారం ఎంఆర్‌పిఎస్ టిఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు మహాధర్నాకు గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దళితబంధు నిరుపేదలకు ఇవ్వాలన్నారు. దళితులు ఎటువంటి లబ్ధిపొందని వారిని ఎంపిక చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేట్ పొందని నిరుపేద దళితులకు దళితబంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బాబు, నమిండ్ల స్వామిమాదిగ, చిలువేరు వీరస్వామి, చిలువేరు రాజేశ్వర్‌రావు, నల్లబాబు, చిలువేరు కవిరాజు, కత్తి వెంకటనర్సు, చిలువేరు అశోక్, నమిండ్ల రాజు, నల్ల ఏలియా, యాకయ్య, నల్ల సారయ్య, మొగిళి, చేరాలు, ఐలయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా కంటి వెలుగు



**పాలకుర్తి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వావిలాల గ్రామంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటిసమస్యలతో బాధపడకూడదనే సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు సహకారంతో మండలంలోని వావిలాల గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.కంటివెలుగును అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## బొడ్రాయి స్థాపితానికి భూమిపూజ

**దేవరుప్పుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**



మండలంలోని కోల్కొండ గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠపన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కూర్నాల రవి గ్రామస్థుల ఆధ్వర్యంలో దేశ గురువు చేతుల మీదుగా బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి నిర్మాణానికి భూమిపూజ చేసి ముగ్గువేయడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్థులు, గ్రామపెద్దలు, పురోహితులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కారుబోల్తా ఐదుగురికి గాయాలు

**దేవరుప్పుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని కోల్కొండ శివారు పాలకుర్తి జనగామ రహదారిపై మహేంద్ర జైలో వాహనం హైదరాబాద్ నుంచి ఉప్పరపల్లి కి వెళ్లతుండగా కోల్కొండ శివారులో వాహనం టైర్ బ్లాస్ట్ కావడంతో వాహనం కిందపడిపోవడంలో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ఐదుగురికి గాయాలు అయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం 108 ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే

**చిల్పూర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**



మండలంలోని కృష్ణగూడెం గ్రామానికిచెందిన మారపాక స్వామి బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకన్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వారి నివాసానికి వెళ్లి స్వామి భౌతికకాయానికి నివాళులర్పించి అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్‌నాయక్, సర్పంచ్, గ్రామస్థులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంటివెలుగు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



కంటివెలుగు నిరుపేదలకు వరంలాంటిదని స్థానిక సర్పంచ్ చుక్క రమేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బుదవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటిచూపు మందగించిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని కళ్ల జోడు పొందాలన్నారు. కంటి పరీక్షలు చేసిన వారికి కళ్ల జోళ్లను పంపిణి చేశారు. అనంతరం ఎంపివో శ్రీధర్‌గౌడ్ కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనమాల, ఏఎన్ఎం కోమల, సరస్వతి, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, సాయికృష్ణ, చాణిక్య, డాటా ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

## తుమ్మ చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
గ్రామాల్లో ఉన్నటువంటి తుమ్మచెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని నల్లకుంట చెరువు కట్ట వద్ద అక్రమంగా తవ్విన చెట్లను బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను విచ్చలవిడిగా కొట్టివేయడం వల్ల జీవాలకు మేత దొరకడం లేదన్నారు. పెంచాల్సిన చెట్లను కొట్టివేయడం చట్టరిత్యా నేరమన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసాని రమేష్, కుల పెద్దలు కుమారస్వామి, మల్లేష్, సాంబయ్య, అన్వేష్, కట్టయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## ఐలాపూర్ జాతర ప్రారంభం

**-పూజలకు సమ్మక్క, సారలమ్మ గద్దెలు ముస్తాబు**

**-నాలుగు రోజుల పాటు జాతర**

**-కొన్ని వేల మంది భక్తులు వస్తారని అంచనా**

**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత**

*కన్నాయిగూడెం (ప్రభాతవార్త):*

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి గ్రామంలో సారలమ్మల జాతర బుధవారం ప్రారంభమైంది. అనంతరం సారలమ్మను ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, తూడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు, ఎంఆర్ఓ వీరాస్వామి, ఎంపీడీఓ, పణి చంద్ర, ఎస్ఐ సురేష్, స్థానిక సర్పంచ్ ఆలం శారద, సారలమ్మ వారిని దర్శించుకున్నారు. నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా పూజారులు ఆయా గ్రామాల్లో గ్రామదేవతలు, బొడ్రాయిలు వద్ద ప్రత్యేక పూజలు చేవారు. అనంతరం దుష్టశక్తులు గ్రామంలోకి రాకుండా పూజారులు బురుకు కట్టెలతో గ్రామ పొలిమేరలో మామిడి ఆకులతో పాటు కోడిపిల్లలను కట్టి తోరణాలు కట్టారు. పూజారులతో పాటు వారి కుటుంబసభ్యులు, బంధువులు సారలమ్మ పూజా మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జాతర ముగిసే దాక అమ్మవారికి సారలమ్మ ప్రధాన పూజారులతో అత్యంత నియమనిష్టలతో పూజలు నిర్వహించారు. సర్వాయి గ్రామం నుంచి బుధవారం సారలమ్మను గిరిజన పూజారులు, వడ్డెలు, భక్తులు, శివ సత్తుల పూనకాల నడుమ తూడుం దెబ్బ టీషర్ట్స్ తో ఐలాపూరన తీసుకెళ్ళారు. గద్దెలపై ప్రతిష్టిస్తారు. గురువారం దట్టమైన అటవీ ప్రాంతంలోని దేవుని గుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకుని వచ్చి గద్దల మీద ప్రతిష్టిస్తారు. బుధ, గురు, శుక్రవారాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్న తర్వాత పూజా సామగ్రిని శుద్ధి చేసి గుడిలో భద్రపర్చడంతో ఐలపూర్ జాతర ముగుస్తుంది. పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా నిర్వహించారు.

## పోరాట ఫలితమే మార్కుల పెంపు

*కేసముద్రం, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త*

యువజన కాంగ్రెస్ పోరాటాల నేపథ్యంలోనే కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల పోటీ పరీక్షలకు సంబంధించి మార్కులు కలిపేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని యూత్‌కాంగ్రెస్ సోషల్‌మీడియా జిల్లా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్ అక్తర్ అన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తప్పిదం వల్ల అభ్యర్థుల అన్యాయం జరుగుతున్నదని, అర్హులైన వారికి ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని, రాత పరీక్షలకు సంబంధించి అదనపు మార్కులు కలపాలని నిరంతరం యూత్ కాంగ్రెస్ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలే అభ్యర్థులకు దోహదపడ్డాయని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఏడు మార్కులు కలుపుతూ బోర్డు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు.

## తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా ఉండాలి

**చైల్డ్ వెల్ఫేర్ కమిటి సభ్యులు దామోదర్**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 01:*

తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలని అప్పుడే వారి నడవడికలు అర్ధం అవుతాయని చైల్డ్ వెల్ఫేర్ కమిటి సభ్యులు దామోదర్ అన్నారు. బుధవారం ముల్కనూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మండి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని విద్యాభ్యాసంలో మాత్రమే ఉపాధ్యాయులు గురువులు అని పిల్లలు ఐదు సంవత్సరాల వరకు ఇంటి పరిసర ప్రాంతాలే ప్రభావితం చూపుతాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండేలా నడుచుకోవాలని అదు వారి భవిష్యత్తులో ఎదగడానికి అవసరం వస్తుందని లేకుంటే వారు చెడు అలవాట్లకు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ టీం సభ్యులు రవి, కృష్ణ, అధ్యాపకులు కవిత, సదానందం, తిరుపతి,శంకర్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడికి 'కార్పొరేట్' శోభ

**మన బస్తీ మన బితో మారిన**

**రూపు రేఖలు**

**రూ.29 లక్షల నిధులతో పనులు**

**సకల వసతులతో చదువులు**

*పరకాల- ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాల అంటే శిథిలావస్థకు చేరుకున్న బిల్డింగులు, పెరిగిపోయిన బెంచీలు, అక్కరకు రాని మరుగుదొడ్లే గుర్తుకు వస్తాయి. కానీ, ఆ అపోహలన్నింటినీ తొలగించేస్తూ ప్రభుత్వ పాఠశాలకు సరికొత్త హంగులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు సమగ్రంగా మార్చే లక్ష్యంతో మన బస్తీ- మన బడి అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. రూ.30లక్షల లోపు పనులే ఉండడంతో టెండర్లు లేకుండానే పాఠశాల యాజమాన్యం కమిటీ ద్వారా పనులు చేపట్టారు. మొత్తం 12 రకాల మౌళిక సదుపాయాలను కల్పించారు. భవనాలకు మరమ్మత్తులు, రంగులు, ప్రహారీల నిర్మాణం,



ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, త్రాగునీరు, గ్రీన్ చాక్ పీస్‌బోర్డులు, కిచెన్ షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలలో డైనింగ్ హాల్, ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు వంటివి ఇందులో ఉన్నాయి.

**కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా పాఠశాల**

పరకాల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని వెలుమవాడ ప్రభుత్వం పాఠశాలకు రూ. 29 లక్షల నిధులతో మన బస్తీ- మన బడి ద్వారా పనులను త్వరితగతిన పూర్తి చేసింది. పాఠశాల ముఖద్వారం చూస్తేనే ఇది కార్పొరేట్ పాఠశాలను గుర్తుకు తెచ్చేలా ఉంది. పట్టణంలో ఎక్కడా లేని విధంగా ఈ పాఠశాలలో సౌకర్యాలను కల్పించారు. దశాబ్దం క్రితం ఉన్న పాఠశాలకు టాయిలెట్లు, మరుగుదొడ్లు సైతం లేకుండేది. ఇప్పుడు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్లు, మరుగుదొడ్లను నిర్మించి అందంగా తీర్చిదిద్దారు.

**ప్రైవేటుకు ధీటుగా సర్కారు బడులు**

**-14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్**

ప్రైవేటుకు ధీటుగా పాఠశాలలను సర్కారు తీర్చిదిద్దుతున్నది. నాణ్యమైన చదువుతో పాటు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోంది. ప్రైవేటు పాఠశాలలకు మంచి సర్కారు బడుల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నది. దీంతో చాలా మంది విద్యార్థులు



ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు ముందుకు వస్తున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చింది.

# వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**వీఆర్ఏ సంఘం రాష్ట్ర మహిళా**

**అధ్యక్షురాలు కంది శిరీషారెడ్డి**

*పరకాల, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త*

వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వీఆర్ఏల జెఏసీ కో కన్వీనర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కంది శిరీషరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద మౌనదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జేఏసీ చైర్మన్, కో కన్వీనర్ రాజయ్య, శిరీషారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగిన వీఆర్ఏలను మంత్రి కేటీఆర్ చర్చకు పిలిచి తమ సమస్యలు పరిష్కరించేందుకు హామి ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం హామి ఇచ్చి 100 రోజులు అవుతున్నా నేటికి అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తతం చేశారు. ఇచ్చిన హామి నెరవేర్చకపోవడంతో ఛలో ప్రగతిభవన్‌కు పిలుపునిచ్చిన వీఆర్ఏలకు మునుగోడు ఎన్నికల వరకు ఆగమని ప్రభుత్వం మాయమాటలు



చెప్పిందని విమర్శించారు. అసెంబ్లీలో కేసిఆర్ ప్రకటించినటువంటి వీఆర్ఏల పే స్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలని అన్నారు. అలాగే ఉద్యోగ భద్రతకు సంబంధించి పదవీ విరమణ తర్వాత పెన్షన్ 55 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే అర్హత కలిగిన వీఆర్వోలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంతా వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో మరో నిరవదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జెఏసీ నాయకులు రమేష్, దాడి మియా రఫీ, వెంకటేష్, యాదవ్, రాములు, గోవిందు, సునీత, మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్వాస ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీని వీడలేదు

**గీసుగొండ మండల ఎంపిటిసిలు**

*పరకాల, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త*

శ్వాస ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీని వీడలేదని పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం ఎంపిటిసిలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గీసుగొండ ఎంపిపి ఎంపిటిసిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కోవర్టులుగా వ్యవహరించి బీఆర్ఎస్ పార్టీలో చేరినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం ఏమి ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీని గీసుగొండ మండలంలో బలోపేతం చేసుకుంటూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటామని అన్నారు. ఇనగాల వెంకట్రామ్‌రెడ్డిని నాయకత్వాన్ని బలపరుస్తూ, రాబోయే రోజుల్లో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకి



అండగా ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఉంటారని అన్నారు. అనంతరం ఇనగాల మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు డబ్బులకు అమ్ముడుపోయేవారు కాదని, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సింహం లాంటి వాళ్లని సింహం వంజా ఎలా ఉంటుందో రాబోయే ఎన్నికల్లో చూస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు పార్టీకి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన కాంగ్రెస్‌పార్టీ స్థానికంగా బలంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు మరచిపోలేదని పార్టీపై ఆదరాభిమానాలు అలానే ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని ప్రజలు ఎప్పుడు మరిచిపోరని, రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తారని రాష్ట్రం, కేంద్రంలోనూ పార్టీ అధికారంఒలకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ ఎంపిపి భీమగాని సౌజన్య, ఎంపిటిసి కాగిత బిక్షపతి, ఎంపిటిసి వి.గోపాల్, ఎంపిటిసి దౌడు కోమల భరత్, ఎంపిటిసి రజిత, సారంగమ్, గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు చాద కొమ్మారెడ్డి దూలం వెంకన్న, గీసుగొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, మండల కార్యదర్శి కూసం రమేష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ అధ్యక్షులు ఎల్లగొండ ప్రవీణ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యస్.సి.సెల్ చైర్మన్ దుపాకి సంతోష్‌కుమార్, గీసుగొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్‌కుమార్, దౌడు వినయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు.

# విద్యా వైద్యానికి అధిక కేటాయింపులు లేవు



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం 2023-24సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి అధిక కేటాయింపులు లేవని అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ పేర్కొన్నారు. కేటాయింపులు లేని ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య ఫలాలు అందకపోవచ్చునని తెలిపారు. చాలామంది మేధావులు జీడీపీలో పదిశాతం విద్యారంగానికి కేటాయించాలని ముక్తకంఠంతో కోరుతున్నప్పటికీ ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం శోచనీయమని అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగం అయిన మహిళా సాధికారతకు అధిక కేటాయింపులు లేకపోవడం బాధాకరం అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనకు అధిక నిధులు కేటాయించకపోవడం వల్ల మేధావుల శక్తిసామర్థ్యాలు నిరూపయోగపడుతుందని తెలిపారు. ఐతే వేతన జీవులకు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు, టీవీలు కొనుగోలు చేసేవారికి కొంత ఊరట కలిగించింది. ఈ బడ్జెట్ అని తెలిపారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించడం వల్ల దేశ సాంకేతిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గిరిజన మిషన్‌కు రూ.పదివేలకోట్లు కేటాయించడం హర్షణీయం అని ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు.

# వెంటనే రైతుల ఖాతాల్లో జమ చెయ్యాలి



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ.. 2022-23 సంవత్సరంలో ఖరీఫ్ వరి పంటను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గిరిజన కొనుగోలు చేస్తానని చెప్పి, వడ్ల కొనుగోలు జీసీసీ సంస్థతో, మహిళా గ్రూపులతో, పీఏసీఎస్ సంఘాలతో ధన్యాన్ని కొనుగోలు చేసి నెల రోజుల వరకు వస్తుంది. కానీ ఈ ప్రభుత్వం ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ చెయ్యలేదని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఖరీఫ్ పంట నాటుకు రైతులు అప్పులు చేసి, పంట సాగు కోసం పెట్టుబడులు తెచ్చి పెడితే ఇంకా కూడా రైతుల ఖాతాలో డబ్బులు చెల్లించలేదని, రైతులు పండించిన పంటకు డబ్బులు రాక, రైతులు నాటు వేసిన కూలీలకు డబ్బులు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారాని, అలాగే యాసంగి వరి పంట సాగు చెయ్యడానికి డబ్బులు లేక, అప్పులు తేలెక ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లయ్ అధికారులు వెంటనే స్పందించి రైతుల ఖాతాలో పండించిన ధాన్యం నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, జిల్లా మైనార్టీ నాయకులు ఎండి.ఖలీల్‌ఖాన్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత, దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతరాయ విద్యుత్ అందించండి

**-కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
అకారణ కరెంటు కోతలపై కిసాన్ కాంగ్రెస్ సెల్ మంగపేట మండల అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు ప్రభుత్వ తీరుపై, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు అని మోసపూరిత మాటలు చెప్పి 12 గంటల కరెంటు ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గడిచిన 15 రోజుల నుండి ప్రజలకు రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా అంతరాయంతో ఇండ్ల కాడికి మోటార్ల కాడికి తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో రైతులకు విద్యుత్ సరఫ రాలో ఎటువంటి అంత రాయం కలవకుండా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో కలిసి సబ్ స్టేషన్ల ముందు ధర్నా చేస్తామని, రైతులను దగా చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కిసాన్ సెల్ మంగపేట మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు.

## ముగ్గురు దారి దోపిడి దొంగలు అరెస్ట్

**ఇంతెజార్‌గంజ్ ఇన్స్‌స్పెక్టర్ డి.మల్లేశ్ యాదవ్**




**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఫిబ్రవరి 01:**
వరంగల్ బస్టాండ్ పరిదిలో తెల్లవారు జామున దారి దోపిడికి పాల్పడుతున్న ముగ్గురు దొంగలను వరంగల్ ఎసిపి కలకోట గిరికుమార్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేసి అరెస్ట్ చేసినట్లు ఇంతెజార్‌గంజ్ ఇన్స్‌నెక్టర్ డి.మల్లేశ్ యాదవ్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడిస్తూ నగరానికి చెందిన షేక్ సోయల్ (19), జంజాల కార్తీక్ (21), షేక్ ఖాజా (23)లు మంగళవారం ఉడయం బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆటోకోసం ఎదురు చూస్తుండగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి కొట్టి తన దగ్గర ఉన్న 9వేల రూపాయలు కొట్టి లాక్కెల్లారని భాదితుడు పిర్యాదు ఇచ్చాడు. బాదితుడు ఇచ్చిన వివరాల ప్రకారం సిసికెమెరాల ఆధారంగా పోలీసులకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిచుకుని ముగ్గురు నిందితులను వారు దోచుకున్న రెండు వేల నగదును ఒక ఫల్సర్ బైక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బి.శివకుమార్, నాగరాజు కానిస్టేబుల్లు శివ, ఉపెందర్, ఎఎఒ సల్మాన్ తదితరులు ఉన్నారు.

## ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**



ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అశ్వరావుపల్లికి చెందిన వాంకుడోతు శ్రీనివాస్ ద్విచక్రవాహనంపై తన వ్యక్తిగత పనులు ముగించుకుని ఇంటికి వెళ్లుతున్న క్రమంలో జనగామ వైపు వెళ్లుతుండగా పాతబస్టాండ్ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఎదురుగా వస్తున్న టాటాఏసీ వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో అతని తలకు తీవ్రగాయాలు కాగా, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన అతడిని ప్రైవేటు వాహనంలో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణి

**కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గాంధీపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పత్తి వీరస్వామి ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాల సహకారంతో బాగా చదువుకొని వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించుకోవాలని కోరారు. కాగా తన పూర్వ విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణి చేయడం తనకెంతో ఆనందంగా ఉందని పిఎస్ హెచ్‌ఎం పత్తి వీరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట్య, గోపి, కృష్ణ, సోమయ్య, కుమారస్వామి, రమేష్, షాహిం పాల్గొన్నారు.




## నేడు ప్రొఫెసర్ సురేల్‌లాల్ పుస్తకావిష్కరణ




**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**
కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, ఎకనామిక్స్ విభాగాధిపతి ప్రొ.బి.సురేష్‌లాల్ నేతృత్వంలో రూపొందించిన ప్రతిష్టాత్మకమైన ఎకనామిక్స్ ఆఫ్ కోవిడ్-19 డిజిటల్ హెల్త్, ఎడ్యుకేషన్, సైకాలజీ పుస్తకావిష్కరణ భారత బయోటెక్ ఫౌండర్, బయోటెక్ అంతర్జాతీయ లిమిటెడ్ కోచైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కృష్ణ ఎల్లా చేతుల మీదుగా ఆవిష్కరించుకుంది. ఈనెల 2న మధ్యాహ్నం 13.30గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటిలోని కోహినూర్ హోటల్‌లో జరుగుతుందని, దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం.కృష్ణ ఎల్లా, డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎ.రాంకిషన్, వరల్డ్ పీస్ పెస్టివల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సిరాజుద్దీన్, వరంగల్ పత్తిపాక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎ.పద్మ హాజరుకానున్నారు. ప్రొ.సురేష్‌లాల్ యుఎస్‌లోని నయా పటేల్‌ల సంయక్తంగా వెలువరించిన ఎకనామిక్స్ ఆఫ్ కోవిడ్-19 డిజిటల్ హెల్త్ ఎడ్యుకేషన్, సైకాలజీ గ్రంథంలో కోవిడ్ సమయంలో భారతదేశంలో జరిగిన విద్య, వైద్య, రంగాలతోపాటు మార్పులపై సమగ్రంగా చర్చించారు. దేశంలో పాలసీ మేకర్స్‌కు ఈ పరిశోధన గ్రంథం కీలకంగా మారుతోంది. ఈ గ్రంథంలో ప్రధానంగా కోవిడ్ సమయంలో ఎకనామిక్స్ మాడలింగ్, ఎకనామిక్స్ ఫుడ్ సెక్యూరిటీ ఫైనాన్స్, డిజిటల్ ఎడ్యుకేషన్, డిజిటల్ హెల్త్ టెలిమెడిసన్, పబ్లిక్ సర్వీస్, సైకాలజికల్ డిస్టబెన్స్, సైకాలజికల్ స్టేటస్ ల్యాబ్, రిసెర్చ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. మొత్తం పుస్తకంలో పరిశోధన 15వ్యాసాలున్నాయి. కాగా, ఈ పుస్తకానికి యుజీసీ న్యూఢిల్లీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ థోరట్ ముందు మాట రాశారు.

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసరావుకు ఘనసన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**
కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును మరొక సంవత్సరం పదవీకాలం పొడగించబడిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానించడం జరిగింది. రిజిస్ట్రార్‌గా బీసీ బిడ్డకావడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గం చూపించే విధంగా కేయూ పురోభివృద్ధికి వీసీ రిజిస్ట్రార్ ముందుకు సాగాలని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ చందు, పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అదనపు కలెక్టర్ జన్మదిన వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లాలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ జన్మదిన వేడుకలు టీఎన్‌జీవో యూనియన్ అధ్యక్షులు, జిల్లా జేఏసీ చైర్మన్ ఖాజాషరీఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్‌జీవో కార్యదర్శి పెండెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.సంపత్, కోశాధికారి ఆఫీజు, పట్టణ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షురాలు సావిత్రి, జిల్లా మహిళా విభాగం కోశాధికారి పూర్ణిమ, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి కనకరాజు, సత్యపాల్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పూరిత కేంద్ర బడ్జెట్

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

వ్యవసాయ వ్యతిరేక బడ్జెట్... పేదల నడ్డివిరిచే బడ్జెట్... తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్థావన లేకపోవడంపై తెలంగాన బిజెపి నేతలు సమాధానం చెప్పాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగానికి ఎలాంటి ఉపయోగం లేని బడ్జెట్ అన్నారు. ఫర్టిలైజర్స్, వ్యవసాయ అనుబంధ వస్తువులు, యాంత్రీకరణ, వ్యవసాయ పథకాలు, కరెంట్ సబ్సిడీలు ఎత్తిఏసేలా కేటాయింపులు ఇది వ్యవసాయం వ్యతిరేఖంగా ఉంది. ఇరిగేషన్ రంగంలో సరైన కేటాయింపులు లువన్నారు. మార్కెట్ఇంగ్ నైపుణ్యం కోసం పెట్టే పెట్టుబడులు, స్టోరేజీ విషయంలో వ్యూ హాత్మకంగా కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నారు. దీని వెనుకు కుట్రకోణం దాగుంది. రైతులకు వచ్చే సబ్సిడీలను క్రమక్రమంగా ఎత్తివేసేలా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. అందుకు ఈ బడ్జెట్‌నే ఉదాహరణ. గత నాలు గేండ్లుగా వ్యవసాయం, అనుం బంధ రంగాలు, సబ్సిడీలకు కేటా యింపులు తగ్గిస్తూ వస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఈ బడ్జెట్.. తెలంగాణకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. కనీసం స్పందన లేదు.. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కర్ణాటకలో



ఎన్నికలు ఉన్నందున అక్కడి భారీ కేటాయింపులు చేసి తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపడంపై బిజెపి రాష్ట్ర నాయకులు సమాచారం చెప్పాలని ఈ రాష్ట్రానికి ఏం తెచ్చారో బిజెపి నేతలు సమాధానం చెప్పాలన్నారు. పేదల నడ్డివిరిచేదిగా బడ్జె ఉంది. పేదలకు అందించే సబ్సిడీలు గ్యాస్, సబ్సిడీలు క్రమంగా ఎత్తేసిన కేంద్రం కన్ను అన్నదాతపై పడిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల సబ్సిడీలు ఎత్తివేసేలా బడ్జెట్ రూపొందించి రైతులకు కేంద్రం అన్యాయం చేస్తుందన్నారు.

# ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం




**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

పట్టనానికి చెందిన వేల్పుల శ్రీధర్ ఆర్మీ జవాన్ పదోన్నతులపై పదవిలోన పొంది సొంత గ్రామానికి చేరుకోగా ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాయలం ప్రాంగణంలో దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతూ ములవిరాట్టు స్వామివారి ప్రాంగణంలో పూజా విధానము జరుపుచు స్వామివారి ఆశీస్సులు స్వీకరించగా నెహ్రూ నగర్ ప్రజలు రోడ్డు షో ద్విచక్ర వాహనాలపై స్వాగతిస్తూ సొంత ఇంటిలో స్కూలు విద్యార్థిని విద్యార్థులచే పుష్పగుచ్చాలపై గన స్వాగతం పలుకగా ముఖ్య అతిథిగా నగరపురపాలక సంఘం చైర్మన్ గటిక రజినికిషన్‌ను గజమాలతో స్వాగతిస్తూ వేల్పుల శ్రీధర్ గత 19వ సంవత్సరాలుగా 2004 నుండి బెంగుళూరు జమ్మూ కాశ్మీర్ పట్టణ కోర్టు స్పెషల్ పోర్సు బిల్డింట్ పిల్లలకు ప్రత్యేక ఫైర్ కోచింగ్ ఇన్స్పెక్టర్గా, పంజాబ్, నాగాలాండ్‌లలో విధి నిర్వాహణ నిర్వహిస్తూ మంచు కొండలలో దట్టమైన అడవి ప్రాంతాలలో దేశ విద్రోహులను హతమారుస్తూ తనతల్లిదండ్రులు భార్య పిల్లలు బంధుమిత్రులను ప్రేమ అనురాగాలు పక్కకు పెట్టి దేశ రక్షణకై ప్రాణాలు సైతం లెక్కచేయక ధైర్య సాహసాలతో 19 సంవత్సరాలు పోరాడి భారత దేశ ముద్దుబిడ్డగా అవార్డు ర్యాంక్‌తో కాల్డాల్ శండిల్‌కుమార్ అధికారి చేతుల మీదుగా పది విరమణ పొందుచు మన స్వగ్రామం చేరుకున్న వేల్పుల శ్రీధర్‌ను అభినందిస్తూ సమాజ సేవలో స్వచ్ఛందంగా ముందుండాలని గుంటి కిషన్ బంధుమిత్రులు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గందె సుజాత, చంద్రమౌళి, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, ముత్యాల వీరస్వామి, వేల్పుల భాస్కర్, రాజేందర్, లావణ్య, రాజేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రజల్ని మభ్య పెట్టే విధంగా కేంద్రం బడ్జెట్ను రూపొందించారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బుదవారం ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓంకార్ భవన్ నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నేతి బీరకాయ చందంగా ఉందని గత బడ్జెట్లలో వలె ఈ బడ్టెట్‌లో కూడా కొత్తదనం ఏమి లేదని కొత్త పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకునే కార్యక్రమం తప్ప పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమం కానరావడం లేదని పెరిగిన ధరల భారతంతో కనీస అవసరాలు తీర్చుకోలేక పేదలు అనేక అవస్థలు పడుతున్నారని పని దినాలు కోల్పోయి కూలీలు, కార్మికులు, పండిన పంటలకు మద్దతు ధరలు లేక కర్షకులు అష్టకష్టాలు పడుతుంటే ధరల నియంత్రణకు కనీస చర్యలు లేవని ఉపాధి కల్పనకు వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ఎలాంటి ప్రణాళిక రూపిందించకపోవడం ఉపాధి కల్పన పట్ల వారికున్న చిత్తశుద్ధి తెలియచేస్తున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా ఒరిగిందేమి లేదని కేంద్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత హామీలను విస్మరించి పేరుకు మనఆరతమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ననబడుతుందని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు కనీస పంటల మద్దతు ధర చట్టం ఉసెత్తకపోవడం దేశీయ వ్యవసాయాన్ని దివాళ తీయించి కార్పొరేటర్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అన్నారు. అంకల్లో 45లక్షల కోట్ల బడ్జెట్ చూపించిన పేద మెదడు ప్రజలకు అవి ఏమాత్రం అందవని ఎద్దేవా చేశారు.

# రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే సహించేది లేదు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

శరతులకు లోబడి పాదయాత్ర చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అంతే తప్పా రెచ్చకొడితే వాఖ్యలు చేస్తే సహించేది లేదని రైతు సమన్వయ సమితి మండల బాధ్యులు బుర్రి తిరుపతి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి నుండి వైఎస్ఆర్ అధ్యక్షురాలు షర్మిల తిరిగి పాదయాత్ర ప్రారంభించనున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర



చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర శరతులకు లోబడి చేసుకుంటారని అంతే తప్పా ప్రభుత్వానికి కాని ముఖ్యమంత్రికి గాని స్థానిక ఎమ్మెల్యేకు గాని అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం మంచిదే అన్నారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా వైఎఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు శరతులకు లోబడి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, సొసైటి చైర్మణ్ మురహరి రవి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, లింగం నాయక్, కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఆంగోతు వీరాసింగ్, కడారి సాయిలు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి రానున్న నాణ్యమైన 24గంటల కరెంట్

**-రైతులు ఆందోళన చెందవద్దు - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



త్వరలో రైతులకు అందుబాటులోకి నాణ్యమైన 24గంటల కరెంట్ అందనుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సంవత్సరం యాసంగి వరి పంట అత్యధిక స్థాయిలో సాగు కాబడుతుందని, ఏక కాలంలో రైతులు వరి నాట్లు వేయడం వల్ల కరెంట్ డిమాండ్ పెరిగి సరఫరా చేయడంలో పలు అంతరాయాలు ఏర్పడడం జరిగింది. తద్వార 24గంటల నాణ్యమైన కరెంటును రైతులకు అందించలేకపోయామని విద్యుత్ సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి, గత వారం రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ సిబ్బందితో పనులను చేపించడం జరుగుతుందని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ అంతరాయం పైన సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం అనంతరం యుద్ధ ప్రతిపాదికన జరుగుతున్న విద్యుత్‌ను పునరుద్ధరణ పనులు చేయాలని 1.5 కి.మీ పొడవు గల నూతన (11 కేవీ) విద్యుత్ లైన్ సరిచేయడం, 9 కొత్త (63 కేవీ) డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, 4 కొత్త (25కేవీ) డీటీఆర్‌ల ఏర్పాటు, 534 ధ్వంసమైన కరెంట్ స్థంబాల ఏర్పాటు ఇంకా నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పనులను గుర్తించి వాటిని త్వరలో పూర్తి చేసి రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటును అందించాలని ఎలక్ట్రీకల్ కన్స్ట్రక్షన్ డీ.ఈ జాటోతు హరి, డీసీ సదానందం, ఏడీ అండ్ ఏఇలలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు.

## గొల్ల కురుమలు ఐక్యతను చాటుకోవాలి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

గొల్లకురుమలు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు అన్నారు. ఈ మేరకు పాపయ్యపేట గ్రామంలో బుదవారం గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాది కాలం నుండి గొల్ల కురుమలు కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. హక్కుల సాధన కోసం ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మండల రవి, కుండె శ్రీశైలం, మందుల వీరస్వామి, కంచె ప్రభాకర్, మహేందర్, కోరె మల్లయ్య, లింగమూర్తి, యాదగిరి, ఐలయ్య, శ్రీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోర్ బంజారపెళ్లి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



మండలంలోని సూర్య పేట తండాకు చెందిన వరుడు దారావత్ మురళినాయక్, వధువు లావుడ్య భానుప్రియల వివాహం గోర్ మంజారే సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో ప్రతి గోర్ బంజార ప్రజలను ఆలోచింప చేసేలా అందరిని ఆకట్టుకునే విధంగా వివాహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోర్ సిక్వాడి కోఆ ఆర్డినేటర్ బోడా కిషన్‌నాయక్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు దరావత్ కిషన్‌నాయక్, భువనగిరి జిల్లా అధ్యక్షులు పాండునాయక్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బానోతు భోజ్యానాయక్, గ్రామ సర్పంచ్‌లాలునాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితులకు అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు కల్పించాలి

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**
**ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష్ కుమార్**



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఎస్టీయు జిల్లా శాఖ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధుసూదన్, జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష్ కుమారలు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా భాషా పండితులు ప్రమోషన్లు లేక పదవీ విరమణ పొందుతున్నారు. 2017 లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా భాషా పండితుల పోస్టులను అప్ గ్రేడ్ చేస్తానని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీ మేరకు 2021 ఫిబ్రవరి మాసంలో 8574 తెలుగు, హిందీ, ఉర్దూ 1852 పిఈటి పోస్టులను అప్డేట్ చేస్తూ జీవో 2, 3, 110 లను జారీ చేశారని తెలిపారు. కోర్టు కేసు సాకుతో పండితులకు ప్రమోషన్లను నిలిపివేయడం శోచనీయమన్నారు. గతంలో 2005 ఉమ్మడి సర్వీసు రూల్స్ సుప్రీం కోర్టులో ఉన్నప్పుడు నాటి ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అదే మాదిరిగా ప్రస్తుతం ఇప్పుడు కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా భాషా పండితులకు పోస్టులు అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు కల్పించాలని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉన్నత పాఠశాలల్లో భాషా పండితులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారని వారు ఆవేదన చెందారు. 1982 నుండి నేటి వరకు భాషా ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి హామి మేరకు భాషా పండితులకు పీఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ ఇదే షెడ్యూల్ లో ప్రమోషన్లు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షులు మూడ్ కసన్ సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాడియా, రవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్



**ములుగు టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని ములుగు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు మండలానికి చెందిన పోరిక ఉమ్మకు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయరాం నాయక్, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మాజీ ఎంపిటీసీ శానబోయిన అశోక్, వేల్పూరి సత్యం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు రాజాహుస్సేన్, రాములు, రామల్ నాయక్, చింతలపూడి నరెందర్‌రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ములుగు పట్టణ కేంద్రం లోని కృష్ణ కాలనీ మండల పరిషత్ నిధులతో సిసి రోడ్డు పనులను ములుగు ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ములుగు పట్టణ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నానని అన్నారు. కేసిఆర్ ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ ఎంపీపీ భూక్య మురళి నాయక్, నాయకులు సంపత్, మొగిలి, రాజేందర్, ఆక్రమ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ కోతలు ఎండుతున్న పంటలు

**పగలు ఇవ్వకుండా రాత్రి పూట విద్యుత్ సరఫరా**
**సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన**



**మంగపేట ఫిబ్రవరి1, ప్రభాతవార్త** మంగపేట మండల లో అప్రకటిత కరెంట్ కోతలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు కరెంట్ వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పోవడంతో కోత దశకు వచ్చిన మిర్చి తోటలు నీళ్ళు లేక ఎండి పోతున్నాయి. నాట్లు వేసిన వరి బీటలు బారి ఎండి పోతున్నాయి దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సిబ్బందిని అడిగితే మాకు సమాచారం లేదు. పైఅధికారులు ఎప్పుడు ఇవ్వమని చెప్తే అప్పుడే విద్యుత్ ఇస్తాం అదే విధంగా ఆదేశాల మేరకు కరంట్ కటింగ్ ఉంటుందని విద్యుత్ సిబ్బంది తెలుపుతున్నారు. దీనితో ఆగ్రహించిన రైతులు కమలాపురం సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. మంగపేట మండలంలో ఎక్కువగా రైతులు మిర్చి, వరి పంటమీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. ఈసంవత్సరం వ్యవసాయ పనులు ప్రారంభం నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు వరి నాట్లు పూర్తైనాయి, మిర్చి కోతలు మొదలవుతున్నాయి ఈసమయంలో కరెంట్ కోతలు మొదలు కావడంతో మిర్చి కోతలకు వచ్చిన కూలీలకు తోటల్లోతాగడానికి నీళ్ళు కూడా దొరకని పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. గత నెల రోజులుగా మంగపేట మండలంలో ఇదే పరిస్థితి నెల కొందని అనేక సార్లు అధికారులకు, సిబ్బందికీ కరెంట్ సరఫరా సమస్య గురించి తెలిపినా వారు పెడచెవిన పెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కమలాపురంలోని సబ్ స్టేషన్ వద్ద రైతులు ఆందోళనకు దిగారు. ఎందుకు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పగలు అసలు కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అక్కడ ఉన్న సిబ్బందిని రైతులు నిలదీశారు. పగలు ఎందుకు కరెంట్ ఇవ్వడం లేదని రాత్రి పూట ఎప్పుడు ఇస్తున్నారని ప్రశ్నించారు. పగలు కరెంట్ ఇవ్వకపోతే సబ్ స్టేషన్ ముందు ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరి ంచారు. ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రకటనలు ఇస్తున్నదని గ్రామాల్లోకి వస్తే అసలు కరెంట్ ఎప్పుడు ఇస్తున్నారు, ఎన్ని గంటలు ఇస్తున్నారు అనేది తెలుస్తుందని రైతులు తెలుపుతున్నారు. వ్యవసాయానికి పగలే కరెంట్ సరఫరా చేయాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు చింతా పున్నారావు, చింతా గోపాల కృష్ణ, వేమా పద్మారావు, మొలకలపల్లి శ్రీనివాసరావు, ఈడ్పుగంటి వెంకటేశ్వర్‌రావు, శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, చింతా సంపత్‌రావు, పుల్లంశెట్టి శ్యాంకుమార్, అన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, గద్దె రాము, మాతా క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

### మహిళా, శిశు సంక్షేమశాఖ జిల్లా ఫోరం కమిటీ ఎన్నిక



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** టిఎన్‌జిఒస్ జిల్లా అధ్యక్షులు, సెక్రటరీ పోలు రాజు, వైస్ ప్రసిడెంట్ కుమార స్వామి, ఆఫీస్ సెక్రటరి సునిల్‌ల ఆధ్వర్యంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా ఫోరం ఎన్నికలు బుధవారం జరిగాయి. ఫోరం జిల్లా అధ్యక్షునిగా కె. శంకర్, వైస్ ప్రసిడెంట్ మిరజా మోహిద్దీన్, జనరల్ సెక్రటరీగా ఎండీ. ఇమ్రాన్ ఖాన్, కోశాధికారిగా వెంకటేశ్వర్ రావులను నియమిస్తూ ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

### హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి చేయూత

**-రూ.51,016లను అందజేసిన తోట సమ్మయ్య దంపతులు**



**కాటారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం గారెపల్లికి చెందిన తోట కమలక్క-సమ్మయ్య దంపతులు రూ.51,016లను విరాళంగా అందజేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు వెల్లడించారు. ఈసందర్భంగా సమ్మయ్య దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, పసుల శంకర్, గోనె శ్రీనివాస్, పసుల రాంచంద్రం, కొట్టె శంకరయ్య, గౌరోజు చిన్న రామన్న తదితరులు పాల్గొన్నారు.

### అదనపుకలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని బుధవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి మొక్కను అందించినట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి కుమార్తె వివాహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు.

# మానుకోటలో ఐదు రోజుల పండుగ మొదలైంది

## భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైన శోభాయాత్ర

## బొడ్రాయి పున:ప్రతిష్ట ప్రారంభ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
భక్తులు ఎంతో కోరిన మొక్కులు తీర్చే గ్రామ దేవతలలో ఒకరైన బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలను బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డా॥ సీతామహాలక్ష్మి దంపతులతో పాటు మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిటీ సభ్యుల సమక్షంలో బొడ్రాయి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జిల్లా కేంద్రంలోని పలు వీధులలో బొడ్రాయి దేవత, పోతురాజు కర్రను ట్రాక్టర్‌పై భక్తి శ్రద్ధల నడుమ ఆటపాటలతో ఆనందోత్సవాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సమయంలో మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఇంటి నుండి బొడ్రాయి దేవతకు మంగళహారతులు ఇంటి ఆడపడుచులు శుద్ధితో కూడిన నీటిని బిందెలతో తీసుకువచ్చి అమ్మవారి ముందు నీళ్ల ఆరపోసి టెంకాయలు కొట్టి వారి కోరిన కోర్కెలను నెరవేర్చాలని కోరారు. దీంతో మానుకోట పట్టణమంతా ఏ వీధి చూసినా భక్తులతో కళకళలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది. బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలు ఐదు రోజుల పాటు రోజుకోవిధంగా పూజలు నిర్వహించి చివరి రోజు బొడ్రాయి విగ్రహ పున: ప్రతిష్ట చేస్తారు. ఇప్పటికే పట్టణ ప్రజలు పండుగను పురస్కరించుకొని బంధుమిత్రులు, ఇంటి ఆడపడుచులను పుట్టింటికి పిలుచుకొని నూతన వస్త్రాలు పెట్టి పండుగ జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున:ప్రతిష్ట కమిటీ సభ్యులతో పాటు వార్డు కౌన్సిలర్లు, పట్టణవాసులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బడిలో పిల్లలు బజారులో ఉపాధ్యాయులు

**మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త:**
ప్రభుత్వం విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం చూపకుండా ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలకు సమయానికనుగుణంగా వెళ్లి విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదేశాలను విస్మరించి సొంత పనులకే అధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలకు వెళ్లేందుకు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలపై విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ చేస్తే అనేక లోపాలు బట్టబయలవుతాయి. ఇలాంటి సంఘటనే బుధవారం జిల్లా కేంద్రంలోని పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సుమారు 30 మంది ఉన్నప్పటికీ ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు పాఠశాలకు వెళ్లి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బయోమెట్రిక్ వేసి అందులో చదువుతున్న పిల్లలకు బయటకు వెళ్లొస్తామని చెప్పి సొంత పనులకు వెళ్లిపోయారు. ఆ క్రమంలోనే ఉదయం 10:30 ని॥లకు బడిలో పిల్లలకు విద్యాబోధన చేయకుండా సొంత పనుల కోసం కోర్టుకు ఎదురుగా ఉన్న హోటల్ వద్ద టీ తాగుతూ వారికి సంబంధించిన వ్యక్తిగత పనుల కొరకు ఒకరికొకరు చర్చించుకుంటూ ఉండిపోయారు. ఒక ప్రక్క విద్యాశాఖాధికారులు పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యకు ధీటుగా నాణ్యమైన విద్యనందించాలని ప్రతి సంవత్సరం తల్లి దండ్రుల వద్దకు వెళ్లి ప్రైవేట్ పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరుతుంటారు. ఇలాంటి ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఆ పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారక తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పత్తిపాక ప్రాంతానికి చెందిన కొంతమంది స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఈ ఇద్దరు ఉపాధ్యాయులు ప్రతి రోజు ఈ విధంగానే వ్యవహరిస్తున్నారని, ఇలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**సొంత పనులకే ప్రాధాన్యత**

**గాలికొదిలేసిన విద్యార్థుల చదువు**

**అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా?**








# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

## శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కార్పోరేటర్ ఉన్నతాధికారులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
ఇటీవల మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానం చేయడంతో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని కార్పోరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్‌తో కలిసి ఉన్నతాధికారులు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించడానికి నైపుణ్య శిక్షణలను ఎంతగానో ఉపయోగపుడుతందని వరంగల్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పీ.డేవిడ్ రాజుఅన్నారు. బుధవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ అగాపే ఇంటర్ ఫెయిత్ మినిస్ట్రీస్ జనగాం వారి ఆధ్వర్యంలో వరంగల్‌లోని మండి బజార్‌లో మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్ ప్రధాన కార్యక్రమం నిరుపేద మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ రెజీనా చిన్నప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతితులుగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పీ. డేవిడ్ రాజు హాజరై మాట్లాడుతూ సమాజంలోని మహిళలు వివక్షతకు గురికాడానికి సామాజిక, సాంఘీక కట్టుబాట్లు సమస్యలు ఒక కారణమైతే ఆర్థిక సమస్యలు కూడా మరో కారణంగా ఉన్నాయని పేదరికం ఆర్థిక సమస్యలు సామాజిక కారణాల వల్ల మహిళలు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫెడ్ పంట సాగుతో రైతులకు లాభసాటి

## ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి



**మహబూబాబాద్ / చిన్నగూడూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**
కొంతమంది రైతులు అనేక సంవత్సరాలుగా ఒకే రకమైన పంట సాగు చేయడం వలన తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన వల్లూరి కృష్ణారెడ్డి అనే రైతు తనకున్న వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫాం తోటను సాగుచేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన జిల్లా అధికారి సూర్యనారాయణ, ఇతర వ్యవసాయ శాఖాధికారులతో కలిసి డైరెక్టర్ సురేందర్ రెడ్డి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫెడ్ పంట సాగుకు ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అదే భూమిలో మరో పంట సాగుతో పాటు ఇతర సామాగ్రికి 4 సంవత్సరాల వరకు సబ్సిడీ మంజూరు చేస్తుందని రైతులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతు వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఒకే రకమైన పంట సాగు చేయటం వలన దిగుబడి రాక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ఆయిల్‌ఫెడ్ పంట సాగు చేయుటకు ఖర్చు తక్కువ వస్తుందని అదేవిధంగా 36 నెలల్లో పంట ఏపుగా వస్తుందని మిగతా పంటల కంటే ఈ పంటపై ఎక్కువ రాబడి వస్తుందన్నారు. ఈ ప్రాంత భూములు ఈ పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. మిగతా పంటలు సాగుచేస్తే కోతుల బెడద ఉంటుందని, ఆయిల్‌ఫెడ్ పంట సాగు చేస్తే వాటి బెడద ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, టెక్నికల్ అధికారి రాజశేఖర్ రెడ్డి, నర్సరీ బాధ్యులు రాములు, రైతులు, పాల్గొన్నారు.

# మన ఊరు మనబడిని ప్రారంబించిన ఎమ్మెల్యే

**బయ్యారం పిబ్రవరి1 ప్రభాతవార్త:**
సియం కెసిఆర్ నాయకత్వంలో చేపట్టిన మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలల రూపురేకలే మారిపోయ్యాయని ప్రభుత్వ పాఠశాలల్లో 12రకాల సదుపాయాల ఏర్పాటు మెదటి విడతలో 3,497 కోట్ల వ్యయంతో 9,123 పాఠశాలలఅబివృద్ధి చేయ్యడం జరిగందని ఇల్లందు ఎమ్మెల్యేబానోత్ హరిప్రియనాయక్ తెలిపారు.మన ఊరు బడి పథకం మొదటి దశ క్రింద ఎంపికై 8లక్షల 24వేలతో మండల కేంద్రంలోని పిజి రోడ్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మౌళిక సదుపాయాలు అబివృద్ధి పనులను ఎమ్మెల్యే బుదవారం ప్రారబించారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే రాష్ట్ర ముఖ్యంత్రి కెసిఆర్ విద్య వైద్యం వ్యవసాయ రంగాలపై ప్రత్యేకదృష్టి సారించి అనతి కాలంలోనే రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. వైద్యరంగంలో కూడా ఎంతో ముందు జాగ్రత్తతో చేయూత నిస్తూ గర్భిణి స్త్రీల దగ్గర నుండి వృద్దుల వరకు ఒక్కరికి ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు.విద్యారంగం చూసుకుంటే నేడు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూల్స్‌లోనూ అనేక రకాల గుణాత్మకమైన మార్పులతో విద్య అందుతుందన్నారు. జడ్పి చైర్మన్ కుమారి బిందు మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం చేపట్టి సకల సదుపాయాలు కల్పిస్తున్నామని విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానాన్ని గొప్ప భవిష్యత్తును పొందేలా అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తున్న సియంకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి తాతా గణేష్, సొసైటి వైస్ చెర్మన్ గంగుల సత్యనారాయణ .యంపిడిఓ చలపతిరావు, యంఇఓ పూల్‌చంద్,సిఐ బాలాజి ,ఎస్ఐ రమాదేవి,పాఠశాల ప్రదానోపాద్యాయులు రచ్చవెంకటేశ్వర్లు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.



# ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఏ రాష్ట్రంలోనైనా ఐదు లక్షల భీమా చెల్లుబాటు అవుతుంది

## వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 01:** భారతీయ జనతా పార్టీ దేశ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఆయుష్మాన్ భారత్‌ను వరంగల్ తూర్పులోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ భీమా పేద ప్రజలకు ఒక వరం అని తూర్పు నియోజక వర్గంలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో ఉచితంగా అందించడానికి ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరొకి కార్డు వస్తుందని ఈ కార్డుతో సమారు 167 రకాల జబ్బులకు వర్థిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు రాష్టం వరకు మాత్రమేనని కాని ఆయుష్మాన్ భారత్ లాంటి భీమా పథకాలు దేశంలోని అన్ని ఆష్ట్రాల్లో చేల్లుబాటు అవుతుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోడానికి వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 24డివిజన్లలో ప్రతి ఒక్క డివిజన్‌లో మూడు రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ తదనంతరం ప్రత్యేక కేంద్రం అందుబాటులో ఉంచుతామని దీనిక డివిజన్ స్థాయిలోని ప్రతి ఒక్క బూతు స్థాయి అధ్యక్షుడు స్థానిక ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ వార్త

# నిర్మాణ రంగాల కార్మికులకు సభ్యత్వాలు అవసరం

## జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్

**మామునూర్ ప్రభారతవార్త ఫిభ్రవరి 01:**

భవణ నిర్మాల రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు గుర్తింపు పొందిన సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉండాలని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్ అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం కలిగి ఉండడం వలన కార్మికునికి ఆపత్కాలంలో అన్ని రకాలుగా ఉపయోగ కరం అని సభ్యత్వం ఉంటే కేంద్ర రాష్ట ప్రభుత్వాల సంక్షేమ సధకాలు అబ్ది చేకూరుతాయని అన్నారు. అనుకోకుండా ఎలాంటి సమస్యలు ఇబ్బదులు వచ్చినా సంఘం తోడుగా నిలుస్తుందనే ఉద్దేశ్యంతో బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపక రాష్ట అధ్యక్షుడు కామల్ల ఐలన్న ఆలోచన మేరకు ప్రతి సంవత్సరం తలపెట్టిన సంఘ సభ్యత్వాలు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట కార్యదర్శి హన్మకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి సూచన సలహా మేరకు బుధవారం సభ్యత్వ రశీదు బుక్కులు స్వీకరించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఉన్న కార్మిక



సోదరును చైతన్య పరిచి మన సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని సంఘ సభ్యత్వాల వలన కలిగే లాభాలను సంక్షేమ పథకాల గురించి తోటి కార్మికులకు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట ప్రచార కార్యదర్శి వరంగల్ ఇంచార్జి వేముల కొండ సంపత్, జిల్లా ప్రచార కార్యదర్శి దేవరుప్పుల బిక్షపతి ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# రత్నగిరిలో మన ఊరు మన బడి పనులు పరిశీలన



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 01:**

మండలంలోని తత్నగిరి గ్రామంలో మన ఊరు మన బడి పనులను ఎంపిడివో ఎల్.బాస్కర్ పరిశీలించారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి అభివృద్ధి పనులను బాల బాలికల వంటశాలను, మరుగు దొడ్లను పరిశీలించి నాన్యతను పాటించాలని గుత్తేదారున్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివోతో పాటు మాణిక్యాపూర్ గ్రామ మండల అధికారులు స్థానిక సర్పంచ్ వంగ సురేశ్, మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి, ఎంపివో నాగరాజు, ఎసివో కుమారస్వామి, పంచాయితీ కార్యదర్శి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## ఎల్కతుర్తి ఎంపిపి మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రబాతవార్త ఫిభ్రవరి 01:**



మండల కేంద్రంలోని కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బధవారం ఎంపిపి మేకల స్వప్న పరిశీలించారు. ఈ సంధర్బంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వలహిస్తున్న కుంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసేకోవాలని అన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రీడింగ్ గ్లాసులు రెటినా కు సంభందించిన పరీక్షలు నిర్వహిస్తారని ఇప్పటికి కేశవాపూర్ గ్రామంలో 1700 వందల మందికా కంటి పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి ప్రెస్కృప్షన్ గ్లాసులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.హైమద్, డా.ఇంత్యేదార్ అహ్మద్, ఓఫ్తోమెట్రిక్ డా.శ్వేత, హెల్త్ అసిస్టెంట్ వకుళ భరణం, రమేశ్, మంగ, స్వరూప్, ఎఎన్ఎంలు అంగన్వాడి కార్చకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ విధ్యార్థుల నుండి ధరకాస్థుల స్వీకరణ

## వరంగల్ ప్రాంతీయ సమన్వయ అధకారి యస్.విధ్యారాణి

**వరంగల్ ప్రబాతవార్త ఫిభ్రవరి 01:**



తెలంగాణ సాంగీక సంక్షేమ గురుకుల విధ్యా సంవత్సరం2023,24 కొరకు టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.డి.సి, టి.టి.డబ్ల్యూ.ఆర్.డి.సి, డిగ్రీ కాలేజీలలో మొదటి సంవత్సరం అడ్మిషన్ కొరకు విధ్యార్థిని విధ్యార్థుల నుండి ధరకాస్థులను అహ్వానించడం జరుగుతుందని వరంగల్ ప్రాంతీయ సమన్వయ అధకారి యస్.విధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంగీక సంక్షేమ గురుకుల, గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీల మొదటి సంవత్సరంలో ధరకాస్థులు కోరుతున్న కోర్సుల్లో బి.ఎ, బి.కాం, బి.బి.ఎ, బి.యస్.సి, కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 5వరకు ఆన్‌లైన్ వెభ్‌సైట్ అందుబాటులో ఉంటుందని అన్నారు.

# ఆపరేషన్ సంజీర్ ప్రారంభించిన ట్రాఫిక్ పోలీసులు



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఫిభ్రవరి 01:**

త్రినగరి పరిదిలోని ట్రాఫిక్ విభాగం క్రమబద్ధీకరణ కోసం తీసుకుంటున్న చర్యల్లో బాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వరంగల్ హన్మకొండ కాజీపేట ప్రాంతాల్లో దోపుడు మండ్ల వ్యాపారస్థులతో ఎలాంటి ట్రాఫిక్‌కు అంతరాయం కలగ కుండా రోడ్డుకు ఇరువైపులా నిర్ధిష్ట పరిదిలో వ్యాపారం నిర్వహించుకోవాలని ప్రణాలికలు సిద్దన చేశారు. హైద్రాబాద్ తరహాలో ఆపరేషన్ జంజీర్ నగర పోలీసుల అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌తో జంజీర్‌లో భాగంగా ఉదయాన్నే చిరు వ్యాపారాలు నిర్వహించు కునేందకు స్థానికి ట్రాఫిక్ సబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తోపుడు బండ్లకు తాళాలు వేసుకుని తాళాలు తమ వద్దనే భద్ర పరుచుకుంటారు. వ్యాపార లావాదేవీలు పూరిస్త అయ్యాక వ్యాపారస్తులు ఇంటికి వెల్లే సమయంలో తళాలను పోలీసులు తొలగిస్తారు. నగరంలో ఆపరేషన్ జంజీర్‌ను తొలిసారి వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ వరంగల్‌లోని పోచమ్మమైదాన్ ప్రాంతంలో తోపుడు బండ్లకు తాళాలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజాబాబు, చిలువేరు డెవిడ్, ఆర్‌ఎస్సైలు పూర్ణచందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, తోపుడు బండ్ల ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు గజ్జెల లింగమూర్తి, అధ్యక్షుడు ఫక్రుద్దీన్ ,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణలోనే ప్రాచీన ప్రసిద్దిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకునిప్రత్యేక పూజలునిర్వహించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాని దంపతులు .ఈ సందర్భంగా ఆలయంలో సాంప్రదాయ ప్రకారం మొదట కోడెను కట్టి, స్వామి వారి షావ ఊరేగింపులో పాల్గొని ఆలయం లోపల ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ముఖ్యంగా వరంగల్ తూర్పు ప్రజలంతా సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడెం ప్రవీణ్, రాజేష్, వ్యక్తిగత సహాయకులు భరత్, పాల్గొన్నారు.



# వర్కర్స్ ఫెడరేషన్

# క్యాలండర్‌ను ఆవిష్కరించిన హసన్‌పర్తి సిఐ

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 01:

తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్ ఫెడరేషన్ క్యాలండర్ సిఐటియు హసన్‌పర్తి మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్‌సెక్టర్ నరేందర్ ముఖ్య అతిదిగా పాల్గొనా బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్ ఫెడరేషన్ వర్కర్స్ కనక స్వామి, నంద, అనిల్, సాంబశివ రావు, లక్ష్మీనారాయణ, భాస్కర్, నద్దునూరి రాజు, నాగార్జున్, రాజు, కొమురవెల్లి, నరేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.



# ప్రతాప్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, కార్పోరేటర్లు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా యాదవ సంఘం సీనియర్ నాయకులు వేల్పుల ప్రతాప్ యాదవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. గ్రేటర్ వరంగల్ 25వ డివిజన్ ఎల్లమ్మ గుడి ప్రాంతానికి చెందిన వేల్పుల ప్రతాప్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జననేత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పోరేటర్లు బస్వరాజు కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, ఆకుతోట తేజస్వినీ శిరీష్, ఎండీ మస్తాన్, వరంగల్ ఎల్పుల అంజన్న యాదవ్, కొత్తవాడ, మట్టేవాడ కమిటీ అందరి తరుపున శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో ఆప్యాయంగా సన్మానించారు.

# సర్కార్ బడులకు మహర్ధశ

**- అశ్వరావుపల్లి మన ఊరు మనబడి ప్రారంభం - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యశాఖ ద్వారా మన ఊరు మనబడి నిధులనుంచి రూ.6.50లక్షల అంచనా వ్యయంతో రఘునాథ పల్లి మండలంలోని అశ్వరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తరగతి గదుల మేజర్, మైనర్ రిపేర్లను, విద్యార్థులు, ఉపాధ్యాయులకోసం కొనుగోలు చేసిన ఫర్నీచర్, గ్రీన్‌బోర్డులు, టాయిలెట్స్ నిర్మాణాలను బుధవారం ఎమ్మెల్యే రాజయ్యప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1001రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి ఒక్కో విద్యార్థి మీద రూ.1.20 లక్షలుఖర్చుచేస్తూ విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత ఆంగ్ల విద్య అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకోసం మన ఊరు మనబడి కార్యక్రమం తీసుకరావడం జరిగిందన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోనే మొట్టమొదటగా అశ్వరావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.6.50లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మౌళిక వసతుల అభివృద్ధి పనులను ఒక పండుగ వాతావరణంలో లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని సర్కార్ బడులకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు అంకితభావంతో నిస్వార్థంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలు ఏదైనా సాధించడానికి టీచర్లు ఇచ్చే సలహాలు సూచనలు వారిమీద చాలావరకు ఎంతో ప్రభావితం చేస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులుఅజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, డీఆర్‌డీవో రాంరెడ్డి, ఎంపీడీవో హషీం, నోడల్‌ఆఫీసర్ రఘునందన్, సర్పంచ్ తూము కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వారాల రమేస్, ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, నాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ సంస్థలకు అధికపన్ను రాయితీ




**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సమంజసం కాదని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగ జయప్రకాష్ అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాత, కొత్తపన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాతపన్ను విధానాన్ని ఎత్తివేయడానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందని ఆరోపించారు. పరోక్ష పన్నుల ద్వారా వేతనాలనుంచి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్నువేయడమే అర్థరహితమని విమర్శించారు. కార్పోరేట్లు, ధనికులకు అధికపన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్తపన్ను విధానంలో వన్నురాయితీ 5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచారు కానీకొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని అన్నారు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంతమేరకు ఉపయోగకరమన్నారు. తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌రూ.2.50లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచడం నామమాత్రమేనని, పొదుపు మొత్తాలపై రాయితీని రూ.1.50లక్షలను అలాగే కొనసాగించారని, 2014కు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ డిమాండ్‌చేసిన స్టాండర్డ్ డిడక్షన్ రూ.5లక్షలు గానీ పొదుపు మొత్తాలపై రూ.3లక్షలు పెంచాలన్న డిమాండ్ కానీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల తరువాత కూడా అమలుచేయలేదని దుయ్యబట్టారు. స్లాబురేట్లు, సవరణ కూడా స్వల్పంగానే ఉందని, ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏమాత్రం తగ్గే అవకావం లేదని, గృహనిర్మాణానికి ప్రోత్సాహం లేదని, మొత్తంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని జయప్రకాష్ విమర్శించారు.

# ప్రజాప్రతనిధులకు గౌరవం దక్కేలా కడియం కృషి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులకు గౌరవం దక్కేలా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు, పార్టీ రాష్ట్రనాయకులు మారజోడు రాంబాబు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పరిచేందుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఎమ్మెల్సీ నిధులనుంచి అధికశాతం రఘునాథపల్లి మండలానికి కేటాయించిన ఘనత కడియంకు దక్కుతుందన్నారు. మండలంలో నూతనంగా ఏర్పడిన జీపీలకు ఎన్ఆర్‌జీఎస్ ద్వారా భవనాల నిర్మాణంకోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సీసీరోడ్లు, లింకురోడ్లకు అధిక నిధులు విడుదల చేశారని ఆయన తెలిపారు. రామన్నగూడెం, కోడూరు గబ్బెట లింకురోడ్లకోసం ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. బానాజీపేట, వెల్లి, ఇబ్రహీంపురం, లక్ష్మీతండా, మంగలిబండతండా గ్రామాలకు కమ్యునిటి భవనాల నిర్మాణంకోసం ఒక్కో గ్రామానికి రూ.10లక్షలు కేటాయించారని అన్నారు. ప్రజాసమస్యలపట్ల అవగాహన ఉన్న కడియం శ్రీహరికి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ టికెట్ అందించాలన్నారు. కడియం శ్రీహరి కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం కడియం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో గవ్వాని నాగేశ్వర్, బాషామియా, దాసరి అనిత, వెంకట్‌నాయక్, బస్సూర్య, చెంచురమేష్, వడ్లకొండ శివకుమార్, ప్రకాష్‌రెడ్డి, గౌరిగ రవి, జోగు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**లింగాలఘణపురం, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం మంథోనిగూడెం గ్రామంలో సర్పంచ్ బొల్లం సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ భవనం, సీసీరోడ్డు నిర్మానానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ భవనం కొరకు రెండువందల గజాల స్థలం ఇచ్చిన దాతలు సురక్ష ఆస్పత్రి జనగామ డాక్టర్లు అయోధ్య, విమల, శ్రీకాంత్, రజని, వందగ జాల స్థలం ఇచినచన బలమె సయ్య, వెంకటయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, బీఆర్ఎస్‌పార్టీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డిప, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, నియోజకవర్గ వర్క్ కమిటీ చైర్మన్లు బొల్లంపల్లి నాగేందర్, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్య లక్ష్మీ, వివిధ గ్రామసర్పంచ్‌లు,



ఎంపీటీసీలు, ఎంఎసీ, పీపీఎస్ సభ్యులు, ప్రజలు తదితరులు చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామవారు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# రాష్ట్ర బడ్జెట్‌లో ఐదుశాతం నిధులు వికలాంగులకు కేటాయించాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్‌లో ఐదుశాతం నిధులు వికలాంగులకు కేటాయించాలని ఎన్‌పీఆర్‌డి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ డిమాండ్‌చేశారు. బుధవారం సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలా ంగుల సంక్షేమంకోసం నిధులు కేటాయించడం లేదన్నారు. ఆసరా పింఛన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ 2014సంవత్సరంలో జీవో నంబర 17విడుదల చేసిందని, ఈ జీవోను 2022అక్టోబరు నుంచి రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేయడం ద్వారా అర్హులైన అనేకమంది లబ్ధిదారుల పింఛన్లు రద్దుకావడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం ద్వారా పింఛన్ల మీద ఆధారపడిన వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత నాలుగు నెలల నుంచి రద్దుచేసిన అర్హులైన వారి పింఛన్లు వెంటనే పునరుద్దరించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వికలాంగుల వివాహ ప్రోత్సాహం వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. చదువుతో నిమిత్తం లేకుండా వైకల్య తీవ్రతను బట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి మోటారు వెహికిల్స్ ఇవ్వాలని, 2016వికలాంగుల హకుకకల పరిరక్షిత చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలను తక్షణమే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ శాఖలన్నింటిలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్‌పోస్టుల భర్తీకోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అంత్యోదయ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, రేషన్‌డీలర్ నియామకాల్లో వికలాంగులకు ఐదుశాతం ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు.

# బీసీసెల్ మండల అధ్యక్షునిగా మేరుగు రవియాదవ్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షునిగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికిచెందిన మేరుగు రవియాదవ్‌ను నియమిస్తున్నట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర బీసీసెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు బుధవారం వారు రవియాదవ్‌కు నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషిచేస్తానని, తనపై నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిరకు, జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్‌కు, సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు, జిల్లాఉపాధ్యక్షులు జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, మాజీసర్పంచ్ మండల నాయకులు మార్క శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మేరుగు రాజయ్య

# ఆర్టీసీ బస్ స్టేషన్ స్థలం నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత

**-ఇరువర్గాలు స్టేషన్‌కు వచ్చి వాదనాలు వినిపించాలని ఎస్ఐ సూచన -ఎస్ఐ జోక్యంతో సద్దుమణిగిన వివాదం -కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్న సహకరించడం లేదని ఆర్టీసీ అధికారుల ఆరోపణ**



కాటారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి శివారులోని మహదేవపూర్ రోడ్డు వైపున గల ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బస్టాండ్ నిర్మాణం కోసం ఇచ్చిన స్థలంలో గత కొన్నేండ్ల క్రితం తొలగించారు. ఉచితంగా బస్ స్టేషన్ స్తలాన్ని ఇచ్చిన యాజమానులకు ఆర్టీసీకి మధ్య హైకోరు ్టలో కేసు నడుస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో డిసెంబర్ మాసంలో బస్‌స్టాండ్ స్థలంలో బస్సులు నిలుపుకోవచ్చని ఆర్టీసికి హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈక్రమంలో బస్సులు నిలుపుకునేందుకు రక్షణ కావాలని ఆర్టీసీ అధికారులు పోలీసులకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈనె 3వ తేదీ లోపు తప్పకుండా బస్సులు నిలుపాలని హైకోర్టు ఆదేశాలున్నా బస్సులను నిలిపి రాకపోకల కోసం, సౌకర్యాల కోసం కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి డిపో మేనేజర్‌తో సహ సిబ్బంది బస్‌స్టాండ్ స్థలంలో నిలిపివేశారు. ఈనేపథ్యంలో భూమి ఇచ్చిన దాతలు కొందరు అక్కడికి చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేయగా పోలీసులు ఎలాంటి సంఘటనలు జరుగకుండా గట్టి చర్యలు చేపట్టారు. కాగా కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో బస్సులు లోపలికి రానివ్వకుండా చర్యలు చేపట్టారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాదనలు వినిపించి సమస్య తలెత్తకుండా ఎవ్వరికి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని సూచించారు. బస్సులు నిలుపుకోవాలని హైకోర్టు స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసిన కానీ ఎవరూ సహకరించడం లేదని ఆర్టీసీ అధికారులు ఆరోపిస్తుండడం గమనార్హం.

# యామన్‌పల్లి పరిసర ప్రాంతానికి చిరుతపులి..!

**-పాదముద్రికలను గుర్తించిన అటవీ అధికారులు**

మహాముత్తారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండలంలోని యామన్‌పల్లి కొత్త చెరువు పరిసర ప్రాంతానికి చిరుతపులి రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. బుధవారం మహాముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామంలో కొత్త చెరువు పరిసర ప్రాంతానికి చిరుతపులి రావడంతో గమనించిన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు రైతులతో కలిసి కొత్త చెరువు సమీపంలోని ప్రాంతంలోకి వెళ్లి చూడగా చిరుతపులి పాదముద్రలుగా అటవీ శాఖ అధికారులు నిర్ధారణ చేశారు. యామన్‌పల్లి కొత్త చెరువు ప్రాంతం నుండి చిరుత పెద్దవాగు గుండా పెగడపల్లి వైపు వెళ్లిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. చిరుతపులి గ్రామం సమీపంలోకి రావడంతో యామన్‌పల్లి గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారి అజాంనగర్ డిఆర్ఓ సురేందర్, యామన్‌పల్లి సెక్షన్ ఆఫీసర్ సుమన్,



బీట్ ఆఫీసర్‌లు రాజ్ కుమార్, శ్రీకాంత్, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యునికి పరామర్శ..

**-రూ.5,016 ఆర్థిక సహామం అందజేత**



మల్హర్‌రావు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ జిల్లా కోశాధికారి తూండ్ల శ్రీనివాస్ తల్లి తూండ్ల మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బుధవారం గ్రామీణ వైద్యులు పరామర్శించి అధైర్యపడొద్దని అండగా ఉంటామని రూ.5,016ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమార స్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు కట్టా చారీ, జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుకతన కార్యదర్శి జంబోజు రవీందర్, జిల్లా ప్రచార కార్యదర్శి మూషం అజయ్, మండల ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, రూరలన కార్యదర్శి లింగమూర్తి, అర్బన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజమల్లు, అశోక్ తదితరులు ఉన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్**



మల్హర్‌రావు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని ఏఎమ్మార్ సిఎండి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, సాయినాథ, దత్తాత్రేయ, నవగ్రహ, ఆంజనేయ స్వామి, నాగదేవత తదితర విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా బొగ్గు తవ్వకాలు చేపట్టాలని సిఎండి మహేశ్వర్ రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్, ఏఎమ్మార్ కంపెనీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# బిజేపిలో ప్రతాపగిరి గ్రామస్థుల చేరిక



కాటారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో పలువురు చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధాని మోదీ సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమాలు చూసి బిజెపిలో ప్రజలు చేరుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, నాయకులు ఉడుముల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**-ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



మల్హర్‌రావు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలంత సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఏఐసిసి కార్యదర్శి మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1 బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, సాయినాథ, దత్తాత్రేయ, నవగ్రహ, ఆంజనేయ స్వామి, నాగదేవత తదితర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎమ్మార్ వైసన ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**-రూ.10వేలు అందజేసిన బిజేపి నాయకులు**



కాటారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఒడిపలవంచ గ్రామంలో బిజెపి నాయకురాలు మేడ రజిత భర్త మేడ వెంకటరాజయ్య ఇటవలే మరణించింది. కాగా వారి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రూ.10వేలను ఆర్థిక సహాయంగా నాయకులచే అందజేపించారు. ఈపరామర్శ ఆర్థిక చేయూతలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి, ఉడుముల వెంకట్ రెడ్డి, వేముల లింగయ్య, వేముల రమేష్, బూత్ కమిటీ అధ్యక్షుడు కొర్రల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి వావిళ్ల రాజలింగు తదితరులు ఉన్నారు.

# యువజన సంఘం అధ్యక్షునిగా శ్రీకాంత్ గౌడ్



మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ శ్రీకాంత్ గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ బుధవారం ప్రకటించారు. బొమ్మ శ్రీకాంత్ గౌడ్ గౌడ విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, వారిని ఐక్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు ఆయన సేవలను వినియోగించుకునేందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు కిరణ్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా నియమితులైన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈబృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్ఠానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ్ జాతి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

దేశంలోని బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్‌లు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 7వ రోజు భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో యాత్ర కొనసాగింది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఇతర నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. బుధవారం జోడో యాత్ర వరకు యాత్ర భాస్కర్‌గడ్డ, పెద్దకుంటపల్లి, వేశాలపల్లి, జంగేడు, ఫక్కీర్‌గడ్డ, ఫైలట్‌కాలనీ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై ఈడీ, సీబీఐ ద్వారా దాడులు చేయించటం జరుగుతుందని, నోటీసులు జారీ చేయటం జరుగుతుందని, కేసులు నమోదు చేసి బయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. దేశంలోని బీజేపీ



ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం పాలన సాగిస్తుందని, తెలంగాణలో సీఎం కేసిఆర్ కుటుంబ పాలన, రాజరిక పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను మరచి బూటకపు వాగ్దానాలతో కాలయాపన చేస్తుందని అన్నారు. అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలను ఇచ్చి గద్దె ఎక్కిన అనంతరం వాటిని విస్మరించి పేద మధ్యతరగతి వారిని ఇబ్బందులకు గురి చేస్తూ పలుమార్లు ధరలను పెంచిందని ఆరోపించారు. బీజేపి పాలనలో పేదవారు బతికే పరిస్థితి లేకుండా పోయిందని, కార్పోరేట్ సంస్థలకు మాత్రం సబ్సిడిలు ఇస్తూ, పేదలకు మాత్రం పన్నులు విధించటం జరుగుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని, రానున్న రోజులలో బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు బుర్ర కోమురయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పృధ్వీ, అయిలవేని రమేష్, చుంచుల మహేష్, దూడపాక శంకర్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, రామినేని రవీందర్, వేణుగోపాల్, రఘుపతిరెడ్డి, ఉడుత మహేందర్, నగునూరి రజనీకాంత్, చరణ్, తోట రంజిత్, బౌతు రాజేష్, బడితెల స్వామి, బడితెల ప్రసాద్, జోరు వెంకటేశ్వర్లు, గోనే శివ, బాలరాజు, చల్లూరి సారయ్య, దుర్గం రఘు, తిరుపతి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు

## -జెడ్పిటిసి గొర్రె సాగర్

## -జూకల్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

చిట్యాల, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

అంధత్వ రహిత తెలంగాణ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జెడ్పిటిసి గొర్రె సాగర్ తెలిపారు. మండలంలోని జూకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ శైలజతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సాగర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరికీ కంటి స్కీనింగ్, విజన్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణ కంటి వ్యాధులకు మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు హానికరమైన కంటి వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో రామయ్య, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీ ఓ రామకృష్ణ, ఏపిఎం మంజుల, ఉపసర్పంచ్ అరవిందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, వైద్యులు మౌనిక, జ్యోత్స్న, గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నాగులమ్మ మహా జాతర నిర్వహణ తేది ప్రకటన

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

పచ్చనికొండ కోనల నడుమ, పక్షుల కిలకిల రావాలతో, పైరగాలుల వీచికలతో ఆదివాసీ సాంప్రదాయాలకు అద్దం పడుతూ అత్యంత వైభవంగా, అశేష జనవాహిని మధ్య కన్నుల పండుగ సాగే ప్రతి రెండేళ్లకు ఒకసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమిన ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేటలో మార్చి 7 నుండి 11 వరకు జరిగే శ్రీ నాగులమ్మ మహా జాతర తేదీలను శ్రీ నాగులమ్మ ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ, ఆలయ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు బుధవారం సమావేశమై ప్రకటించారు. శ్రీ నాగులమ్మ జాతర మార్చి 7,8,9,10,11 తేదీలలో ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మార్చి 7వ తేదీన మండె మెలుగుట, 8వ తేదీన యెర్ర గుట్టల నుండి సదాలమ్మ దేవతను తీసుకుని రావడం, 9వ తేదీన శ్రీ నాగులమ్మ తల్లి గండొర్రె గుట్ట నుండి రాక, అమ్మవారి కళ్యాణం, అగ్ని గుండాలు, 10వ తేదీన మొక్కులు చెల్లించుట, 11వ తేదీన అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయుట ఉంటుందని, నాగులమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నాగులమ్మ నాగ రమేష్, కొమరం ధనలక్ష్మి, మయబోయిన శివ, కొమరం గాయత్రి, సోడి శ్రీను, కుర్సం హేమలత, బాడిశ నవీన్, పూజారులు వడ్డేలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, వీరమ్మ, ఈసంసమ్మక్క, సమ్మక్క, రామూర్తి, శివ నాగేశ్వరి, రామదేవి, స్వరూప, భవాని, లక్ష్మి, సుప్రజ, నాగార్జున్, వికాస్, రాము, ట్రస్ట్ సభ్యులు, బొడ ప్రవీణ్, శ్రీకాంత్, మహేష్, సంతోష్, ఆదినారాయణ, జైభీమ్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో దేశం అందకారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

కేంద్రంలో బీజేపీ పాలనలో దేశ ప్రజలు అందకారంలోకి వెళ్లారని వైఎస్సార్ టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యకర్తల సమావేశం బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన వారు అప్పం కిషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ టీపీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ ఇప్పటి వరకు పలుమార్లు పేద మధ్య తరగతి ప్రజల అవసరాలైన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల



ధరలను గణనీయంగా పెంచటం వలన ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పాలన సాగిస్తున్న మోదీ సర్కార్ పేదలపై పన్నుల భారం మోపుతూ బడా కార్పోరేట్ సంస్థలకు మాత్రం రాయితీలు కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆరోపించారు. దేశంలో లాభాలతో నడుస్తున్న పలు ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి గుత్తేదారులకు అప్పగించటం కోసం ప్రైవేటీకరణను వేగవంతం చేస్తుందని అన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను కేసిఆర్ మభ్య పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొండపాటి మధుకర్‌రెడ్డి, నడిగట్టి కుమారస్వామి, కస్తూరి రమేష్, సదయ్య, పల్లబోయిన తిరుపతి, నరేష్, మారపల్లి సుధాకర్, మెరుగు కృష్ణ, అల్లి అర్జున్, మహ్మద్ సమీరా, శ్రీలత, కొలిపాక మౌనిక, తిరుపతి, క్రాంతి, నరేష్, మోహన్, సారంగపాణి, శేఖర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రాజ్‌కుమార్‌కు అభినందనలు

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన గజ్జె రాజ్‌కుమార్ తెలంగాణ నేతకాని కుల సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చల్లూరి కమలాకర్, నాయకులు బెద్దల పోషయ్య, బెంబడి కోటేశ్వర్, దుర్గం రాజేశం, గోమాస సమ్మయ్య, గోగు సమ్మయ్య, మల్లయ్య, జాడీ అశోక్, దుర్గం అశోక్, సెగ్గెం రాజసమ్మయ్య, కొత్తపల్లి సుధాకర్, జనగాం ప్రభుదాస్, ఆకుదారి రాజేశ్, బెద్దల రాజేశ్, జిముడు కత్తెరశాల తదితరులు పాల్గొన్నారు.

# మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి తూముల శ్రీనివాస్ తల్లి గారు మృతి చెందగా అసోసియేషన్‌కు చెందిన నాయకులు బుధవారం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయటంతో పాటు ఆర్థిక సహాయంను అందజేశారు. జిల్లా అధ్యక్షుడు చాగర్తి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో సభ్యులు రూ. 5016లను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, భద్రయ్య, నర్సింహాచారి, కుమార్‌యాదవ్, ఆజయ్, రవీందర్, లింగమూర్తి, అశోక్‌రెడ్డి, అశోక్, ప్రభాకర్, రాయమల్లు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువల నీరు కోసం ఎమ్మెల్యేకు వినతి

కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తమ గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా తమ పంట పొలాలకు సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని లాలుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. మహబూబాబాద్ తరలివెళ్లిన ఈ రైతులు బుధవారం ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వినిపించారు. ఎస్సారెస్పీ కాలువ నీటిని అందిస్తే రెండు వేల ఎకరాల తమ వ్యవసాయ భూములకు ప్రయోజనం చేకూరుతుందని వారు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తమ పంట పొలాలకు కెనాల్ నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం

- బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఊసే లేదు- మార్చి 17న బయ్యారం నుండి సిపిఐ మహాపాదయాత్ర

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు



*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:* కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసిందని ముఖ్యంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి సంస్థకు నిధులు, ములుగు, మహబూబాబాద్ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఎలాంటి హామీ ఇవ్వలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య, పోడు భూముల పట్టాలు, అనేక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బయ్యారంలో ఉన్న ఇనుప ఖనిజాన్ని తరలించుకుపోయారని అప్పుడు సిపిఐ పార్టీ చేసిన పోరాటాల వలన అప్పటి ప్రభుత్వాలు వెనక్కి తగ్గాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకనుగుణంగా చట్టాలు తీసుకువచ్చిందని, వీటికి వ్యతిరేకంగా మార్చి 17న జిల్లాలోని బయ్యారం మండల కేంద్రం నుండి హైదరాబాద్ వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర చేస్తున్నామని, ఈ యాత్రకు పార్టీ రాష్ట్ర, కేంద్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మేకల రవి, తమ్మెర విశ్వేశ్వరరావు, బి. విజయ సారధి, భిక్షపతి, రాజ్‌కుమార్, మల్లికార్జునరావు, సుధాకర్ రెడ్డి, బి. అజయ్, శ్రీనివాస్, ప్రసాద్, అశోక్ స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# మోటర్లు దొంగతనం చేస్తుండగా పట్టుబడ్డ దొంగలు

### - పట్టణ సిఐ సతీష్



*మహబూబాబాద్, ప్రభాతవార్త:* జిల్లాలో వరుసగా వ్యవసాయ బావుల వద్ద మోటర్ల దొంగతనాలు జరుగుతుండడంతో నిఘా పెట్టిన పోలీసు అధికారులు కురవి, మహబూబాబాద్ రూరల్, కేసముద్రం ప్రాంతాలలో 5 మోటార్లు దొంగతనం చేస్తుండగా జిల్లాలోని గిరిప్రసాద్ నగర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు నిందితులైన తోట అఖిల్, షేక్ ఇమామ్, ఉపేందర్‌లను పట్టణ పోలీసులు బుధవారం పట్టుకున్నారని పట్టణ సిఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గురు త్రాగుడుకు బానిసై, జల్సాలకు అలవాటు పడి తక్కువ శ్రమతో ఎక్కువ నగదు సంపాదించవచ్చనే ఉద్దేశ్యంతో వరుసగా వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటుచేసి మోటర్లను దొంగతనం చేయడం మొదలుపెట్టారు. ఇదే క్రమంలో కురవి, మహబూబాబాద్ రూరల్, కేసముద్రం ప్రాంతాలలో 5 మోటార్లు దొంగతనం చేసి ఆటోలో వెళుతుండగా అనుమానాస్పదంగా ఉండడం వలన వారిని పట్టుకొని విచారించగా వారు దొంగతనం చేశామన్నారు. వాటి విలువ 83,500 రూపాయలు ఉంటుందన్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ రామ్‌కుమార్, కానిస్టేబుల్ రుద్రయ్య, సుమన్, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు బాల్య వివాహాలను అరికట్టాలి

### - సిసిఎస్ సిఐ మోహన్



*మహబూబాబాద్, ప్రభాతవార్త:* సమాజంలో ప్రతి ఒక్కరు ఆడపిల్లల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని అందువల్లనే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అందుకే తల్లిదండ్రులు బాల్యవివాహాలను అరికట్టాలని సిసిఎస్ సిఐ గంగ్రాతి మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో షీటీం, సైబర్ క్రైం, భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కుటుంబ నేపధ్యానికి అనుగుణంగా ఆలోచనలు చేయాలని తల్లిదండ్రులు మనపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, అలాంటి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా విద్యపైనే దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. సమాజంలో కొంతమంది వ్యక్తులు మాయమాటలు చెప్పి మోసం చేస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. సంధ్యారాణి, సిసిఎస్ ఎస్సై మురళీధర్, పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, షీటీం ఎస్సై సుందన, ఏఎస్సై ఆనంద్, అరుణ, ఊర్మిళ, భరోసా ఎస్సై దీపిక, తదితరులు పాల్గొన్నారు.

## కారాగారంలో కంటివెలుగు కార్యక్రమం



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:* జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో కంటి వెలుగు కార్యక్రమాన్ని సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యాధికారులు ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన కారాగార పర్యవేక్షణాధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందరి ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి అందు జైలు సిబ్బందికి, ఖైదీలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందచేశారు. శరీరంలోని అన్ని అవయవాల కన్నా కళ్ళు ప్రధానమైనవన్నారు. ప్రపంచాన్ని చూపిస్తూ మనకు దిశానిర్దేశం చేసే కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి అంబాల అంబరీష, వైద్యులు అబ్దుల్ రవూఫ్, కృష్ణ, జైలు అధికారులు భిక్షపతి, నారాయణ, ఇఫ్తికార్ అహ్మద్, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సీఎంపీఎఫ్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్

*ఇల్లెందు, ప్రభాతవార్త :* కొత్తగూడెంలోని సీఎంపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ప్రస్తుత ఉద్యోగులు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ యొక్క ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే డిజిటల్ కమ్యూనికేషన్ ద్వారా త్వరితగతిన పరిష్కరించడం కొరకు ఈ డిజిటల్ కమ్యూనికేషన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని, ప్రావిడెంట్ ఫండ్ మరియు పెన్షన్ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే ఈ మెయిల్ ఐడీ, ఫోన్ వాట్సప్ నెంబర్ ద్వారా తమ సమస్యలను సీఎంపీఎఫ్ అధికారులకు తెలపాలని జీఎం అన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఏజెన్సీలో వందశాతం పదోన్నతులు గిరిజనులకే ఇవ్వాలి

### ఎమ్మెల్యేను కోరిన ట్రైబల్ టీచర్స్ సంఘం



*బయ్యారం ఫిబ్రవరి 1(ప్రభాతవార్త):* ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం నియామకాలు స్థానిక గిరిజనులకు కల్పించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్‌కు ట్రైబల్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటి ( టిటిజెఎసి) వినతి పత్రం అందజేశారు.ఇది రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ నందు పొందు పర్చబడినదని ఇది గిరిజనుల హక్కుఅని,అదేవిధంగా మైదాన ప్రాంత గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు బదిలీలు ,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని కోరారు.ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వారిలో టిటిజెఎసిరాష్ట్ర నాయకులు మోకాళ్ళ రామచంద్రయ్య,రాంబాబు,గంగావతి శ్రీనివాస్, బానోత్ బోజ్యా,బి వీరు రాము, మంగిలాల్,కౌసల్య, కుమారి,తారాబాయి,రవీందర్,జినాగేశ్వరరావు ,బానుజీ, పడితియా,భద్రు,లచ్చిరాం తదితరులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*మరిపెడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:* మండలంలో ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపిడీవో కేలోతు ధన్‌సింగ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరవుతున్నారని ఎంపీటీసీలు, సర్పంచులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై ఝాన్సీ



*మరిపెడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:* సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సైలు ఝాన్సీ, సంతోష్‌లు అన్నారు. బుధవారం మున్సిపాల్టి కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌లో పబ్జి, లోన్‌యాప్, ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రాం ఉపయోగిస్తూ బ్యాంకు నుండి రైతు బంధు నుండి ఫోన్ చేస్తున్నామని మోసాలకు పాల్పడుతున్నారు. నేరాలకు గురైనవాళ్లు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. లేదంటే 1930 నెంబర్‌కు గాని, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అందమైన బాలికలను సోషల్ మీడియాలో చూసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనులకు బిల్లులు రాకపాయే

## మండల సభలో ప్రజాప్రతినిధుల ఆవేదన

**దంతాలపల్లి, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త**

గ్రామాలలో ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడం జరిగిందని ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి పనులను చేపడితే నెలలు గడుస్తున్నా చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నామని సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వోలాద్రి ఉమ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సభకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాజరు కాగా సర్పంచులు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బిల్లులు సకాలంలో రావటం లేదని సభ దృష్టికి తీసుకురాగా అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల వ్యవ సాయాధికారి అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## తాటిచెట్టు పైనుండి పడటంతో గాయాలు

**నెల్లికుదురు, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త**



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బింగి యాకయ్య ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి కిందపడటంతో తీవ్రగాయాలైనట్లు కల్లుగీత కార్మికసంఘం మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కల్లుగీత వృత్తినే నమ్ముకుని కుటుంబ జీవనం కొనసాగిస్తున్న యాకయ్య నేడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారిపడటంతో ఎముకలు విరిగి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సిన పరిస్థితిలో ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి రాజేష్,నాయకులు కొయ్యేడి ఏకాంతం, ఉడుత సురేష్, బత్తిని కిషన్, వేణు,బైరు వేణు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వైద్యాధికారులు

**దంతాలపల్లి, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త**



గతంలో మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన వైద్యా ధికారులు డేవిడ్, శైలజలు గత కొంతకాలంగా ఇంచార్జి అధికారులుగా వ్యవహరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్యాధికారులను నియమించడంతో బుధవారం వైద్యాధికారులుగా చైతన్య, స్పందన విధుల్లోకి చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో వైద్య పరమైన సమస్యలు ఉంటే సమీపంలో ఉన్న ఏఎన్ఎం, ఆశావర్కర్లను సంప్రదించాలని కోరారు.

## రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ధర్నా

**నర్సంపేట, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త**



డివిజన్‌లోని రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేతనాల పెంపు కోసం జరుగుతున్న మొదటి రోజు సమ్మె సందర్భంగా నర్సంపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా జరిగి, లేబర్ ఆఫీసర్ మహబూబ్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ మోడం మల్లేషం, మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు తాళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గిన్నారపు కుమారస్వామి, కోశాధికారి దిడ్డి బుచ్చి రాములు, ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, గురిజాల వెంకటరెడ్డి, ముఖ్య సలహాదారులు పోశాల కోటేశ్వర్, పెరుమాండ్ల నర్సయ్య, సహాయ కార్యదర్శి నల్ల శ్రీను, గందం శరత్‌బాబు, దూలం సాంబయ్య, కార్యవర్గ సభ్యులు అనుముల సురేందర్, కాటిపాక యాకయ్య, మండల స్వామి, కంచర్ల సమ్మయ్య, భువనగిరి సురేష్, సముద్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దయన్న అభిమానులకు ఫోటోఫ్రేమ్స్ పంపిణీ

**కొడకండ్ల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త :**

మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామప్రజలకు, అభిమానులకు మంత్రి దయాకర్‌రావుతో దిగిన ఫోటో ఫ్రేమ్స్‌ను గ్రామ ముఖ్యనాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కాటూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి మొల్గూరి కొమురయ్య, గ్రామరైతు కోఆర్డినేటర్ పున్నూరి సంపత్‌రావు, ఎంపీటీసీ రామ్‌కోటినాయక్, మండల ప్రధాన కార్యదర్శి కైరోజు సత్యనారాయణ, సమన్వయ కమిటీ మెంబర్ గుండెబోయిన కిష్టయ్య, పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఉపాధ్యాయుడు మాకొద్దు

**-రోడ్డుపై బైటాయించి విద్యార్థుల ఆందోళన**

**-ఉపాధ్యాయుడిని బదిలీచేస్తు విద్యాశాఖ ఉత్తర్వులు**

**గార్ల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త:**



గత కొంతకాలంగా పాఠశాలకు మద్యం సేవించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు బాధ్యతారహితంగా వ్యవహరించే గణిత ఉపాధ్యాయుడు మాకొద్దంటు విద్యార్థులు పాఠశాల నుండి రోడ్డుపై బైటాయించి ఆందోళన చేసిన సంఘటన బుధవారం సీతంపేట గ్రామంలో జరిగింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జి.కృష్ణ స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కొంత కాలంగా పాఠశాలకు మద్యం సేవించి వస్తున్నాడని, తరగతి గదిలో గణిత పాఠాలు కూడ సరిగా బోధించడని, బాలికల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తాడని ఆరోపించారు. పాఠశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల పట్ల ప్రవర్తన తీరు బాగా లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోకేష్ మండల విద్యాధికారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారని, అయినా ఉపాధ్యాయుడిలో ఎలాంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యంసేవించి పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయుడు మాకొద్దని, తక్షణమే బదిలీ చేయాలని గతరెండు గంటల పాటు ఎండలో రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. విద్యార్థి సంఘాలు మద్దతు ఇచ్చి వారితో పాటు ఆందోళన చేశారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడకుండా ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్‌సిబ్బందితో పర్యవేక్షణ చేశారు. రోడ్డుపై బైటాయించి ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకొని ఎంఈఓ బి.పూల్‌చంద్ చేరుకొని ఉపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకొంటామని ఆందోళన చేస్తున్న విద్యార్థులు, సంఘాలకు హామీఇచ్చిన విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ససేమిరా ఒప్పుకొనేది లేదని భీష్మించి కూర్చోవడంతో ఈవిషయాన్ని వెంటనే జిల్లా విద్యాశాధికారి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే డిఈఓ పి.రామారావు స్పందించి సదరు ఉపాధ్యాయుడిని మరిపెడ మండల నెలుకుర్తి ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేస్తు ఉత్తర్వులు జారిచేయడం జరిగింది. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. విద్యార్థుల ఆందోళనలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు, స్థానిక ఎంపిటిసి గుండెబోయిన నాగమణి విద్యార్థుల ఆందోళనకు మద్దతు ఇచ్చారు.

## కొన్నె గ్రామంలో దుర్గామాత ఉత్సవాల తేదీ ఖరారు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త :**

మండలంలోని కొన్నె గ్రామంలో దుర్గామాత ఉత్సవాల ముహూర్తం తేదీలను ఖరారు చేసినట్లు సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ తెలిపారు. బుధవారం దుర్గామాత ఆలయ ఆవరణలో గ్రామపెద్దలు, వివిధ కులసంఘాల పెద్దలతో కలిసి సమావేశమైనారు. ఈ నెల 25, 26తేదీన దుర్గామాత ఉత్సవాలు జరుపాలని అన్ని కులాల పెద్దమనుషులతో కలిసి నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సిద్దిరాములు, పురోహితులు మిన్నలాపురం హన్మంతరావు, డుబ్బుల పూజారులు శ్రీనివాస్, నర్సింహులు, కిరణ్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, వార్డుసభ్యులు పసుల ఎల్లమ్మ, దశరథ, జవ్వాజి నర్సింహులు వెంకటేశ్‌తదితరులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ జాతర ప్రారంభం

**-పూజలకు సమ్మక్క, సారలమ్మ గద్దెలు ముస్తాబు**

**-నాలుగు రోజుల పాటు జాతర**

**-కొన్ని వేల మంది భక్తులు వస్తారని అంచనా**

**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత**

**కన్నాయిగూడెం (ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి గ్రామంలో సారలమ్మల జాతర బుధవారం ప్రారంభమైంది. అనంతరం సారలమ్మను ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, తూడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు, ఎంఆర్ఓ. వీరాస్వామి, ఎంపీడీఓ, పణీ చంద్ర, ఎస్ఐ సురేష్, స్థానిక సర్పంచ్ ఆలం శారద, సారలమ్మ వారిని దర్శించుకున్నారు. నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా పూజారులు ఆయా గ్రామాల్లో గ్రామదేవతలు, బొడ్రాయిలు వద్ద ప్రత్యేక పూజలు చేవారు. అనంతరం దుష్టశక్తులు గ్రామంలోకి రాకుండా పూజారులు బురుకు కట్టెలతో గ్రామ పొలిమేరలో మామిడి ఆకులతో పాటు కోడిపిల్లలను కట్టి తోరణాలు కట్టారు. పూజారులతో పాటు వారి కుటుంబసభ్యులు, బంధువులు సారలమ్మ పూజా మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జాతర ముగిసే దాక అమ్మవారికి సారలమ్మ ప్రధాన పూజారులతో అత్యంత నియమనిష్టలతో పూజలు నిర్వహించారు. సర్వాయి గ్రామం నుంచి బుధవారం సారలమ్మను గిరిజన పూజారులు, వడ్డెలు, భక్తులు, శివ సత్తుల పూనకాల నడుమ తూడుం దెబ్బ టీషర్ట్స్‌తో ఐలాపూరన తీసుకెళ్ళారు. గద్దెలపై ప్రతిష్టిస్తారు. గురువారం దట్టమైన అటవీ ప్రాంతంలోని దేవుని గుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకుని వచ్చి గద్దల మీద ప్రతిష్టిస్తారు. బుధ, గురు, శుక్రవారాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్న తర్వాత పూజా సామగ్రిని శుద్ధి చేసి గుడిలో భద్రపర్చడంతో ఐలపూర్ జాతర ముగుస్తుంది. పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా నిర్వహించారు.



# తిమ్మాపురం గ్రామాన్ని బయటకు తరలించవద్దు

గూడూరు, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ శివారు అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామాన్ని పునరావాసం పేరుతో మరో ప్రాంతానికి తరలించేందుకు అధికారయంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, ఎవెకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేసారు. తిమ్మాపురం గ్రామాన్ని ఈ పార్టీల నాయకులు బుధవారం వేరువేరుగా సందర్శించి ఆ గ్రామస్తులతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై అడిగి తెలుసుకున్నారు. అడవి మధ్యలో అడ్డంకిగా ఉందన్న నెపంతో తిమ్మాపురం గ్రామాన్ని అక్కడి నుండి తరలించేందుకు అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రయత్నాలను, దానిని



గ్రామసు_లు వ్యతిరేకిస్తున్న తీరును మీడియా బహిర్గతం చేసిన నేపథ్యంలో పార్టీల నాయకులు స్పందించి గ్రామాన్ని సందర్శించారు. స్వాతంత్ర్యం రాక పూర్వమే ఏర్పడిన ఈ గ్రామాన్ని ఇప్పుడు పొంతనలేని కారణాలు చూపుతూ ఖాళీచేయించాలని చూడడం సమంజసం కాదన్నారు. ఆదివాసీ గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అధికారులు తీసుకుంటున్న ఈ నిర్ణయాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గ్రామానికి చెందిన గూడెం పెద్ద పిడబోయిన లక్ష్మయ్య, దొర ధనసరి రమేష్, వార్డు సభ్యుడు పెనక మహేందర్‌లతో పాటు గ్రామస్తులందరితో వారు మాట్లాడి ధైర్యం చెప్పారు. తిమ్మాపురం



గ్రామానికి వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని, కట్ చేసిన త్రీఫేస్ కరెంట్ సరఫరాను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. గ్రామానికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు కూడా మంజూరు చేయాలన్నారు. తిమ్మాపురం వాసులకు అండగా నిలిచి ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సందర్శనలో ఎన్డీ నాయకులు బందారు ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, జి.సక్రు, పుల్లన్న, సాయిఉలు, లింగ్య, ఎస్‌కె బాబు, లింగన్న, జీవన్, పడిగె శ్రీను, ఉపేంద్రచారి, కాంగ్రెస్‌పార్టీ నుండి పిఎసిఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అమరేందర్‌రెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, యాకాంబ్రం, రవి, శ్రీనివాస్‌లు ఉన్నారు.

# ప్రారంభమైన చింతలగట్టు జాతర



### మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు, పూజారుల సాంప్రదాయ కార్యక్రమాలు

గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మేడారం మినీ జాతరకు అనుబంధంగా కొనసాగుతున్న మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ మినీ జాతర బుధవారం ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు భక్తులకు కనువిందు చేయనున్న ఈ జాతరను తొలిరోజు ఆదివాసీ సాంప్రదాయ రీతిలో కార్యక్రమాలు చేపట్టి శ్రీకారం చుట్టారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వస్తున్న శివసత్తులు, భక్తులు తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర ప్రారంభ సూచకంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి చుట్టూ పొలి చల్లారు. జాతర ప్రాంగణంలో, పొలిమేరల్లో కూడా పొలి చల్లి తోరణం కట్టారు. గుడి ప్రధాన ద్వారం వద్ద గుమ్మడికాయ పగలగొట్టి దిష్టి తీసారు. తుడుం మేళం, శివసత్తుల పూనకాల నడుమ ఈ వేడుకను చేపట్టారు. అంతకు ముందే సారాలమ్మ దేవతకు సంబంధించి మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన సిద్దబోయిన వంశస్తులు, పగిడిద్దరాజుకు సంబంధించి జగన్నాయకుల గూడెం నుండి పెనక వంశీయులు, గోవింద రాజులుకు సంబంధించి కొమురంభీం గ్రామం నుండి సనప వంశీయులు, నాగులమ్మదేవతకు సంబంధించి కొత్తగూడ మండలం గోపాలపురం నుండి తుర్స వంశీయులు పసుపు కుంకుమలతో తరలివచ్చి ఆయా గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. జాతరకు యాటపోతులు, కోళ్లతో తరలివస్తున్న భక్తులు వనదేవతల సన్నిధిలో వాటిని జడితి పట్టించి తల్లులకు సమర్పించుకుంటున్నారు. బంగారం(బెల్లం ప్రసాదం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. పిల్లలను, పెద్దలను ఆకర్షించే విధంగా జాతర ప్రాంగణంలో దుకాణాలు కూడా వెలిసాయి. తల్లుల దయతోనే తమకు సంతాన భాగ్యం కలిగిందంటూ కురవి మండలం సూదనపల్లి నుండి నవజాత శిశువుతో పాటు ఆ కుటుంబం తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ జాతర ప్రాంగణం బుధవారం నుండి జనజాతరగా మారింది. జాతర కమిటి అధ్యక్షుడు పెనక నాగయ్య, పూజారుల కమిటి అధ్యక్షుడు దారం సిద్దుల ఆధ్వర్యంలో జాతర తొలిరోజు కార్యక్రమాలను నిర్వహించారు.

# అంగన్‌వాడీ పిల్లలకు అస్వస్థత




### చికిత్సకై ఆసుపత్రులకు తరలింపు, సందర్శించిన అధికారుల బృందం

గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండలంలోని లైన్‌తండా (వెనకతండా) అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన ముగ్గురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. అంగన్‌వాడీ కేంద్రంలో మంగలవారం రోజు మధ్యాహ్నభోజనం తర్వాత వారు అక్కడే ఆడుకుంటూ అస్వస్థతకు గురికాగా వెంటనే వారిని గూడూరు సిహెచ్‌సికి తరలించారు. అందులో జస్వంత్ అనే బాలుడికి సీరియస్‌గా ఉన్నట్లు గుర్తించిన క్రమంలో బాలుడిని తల్లిదండ్రులు హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితే వీరి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా అంగన్‌వాడీ టీచర్ ప్రమీల ఆరోజు సర్కిల్ మీటింగ్ ఉందని వెళ్లగా ఆయా తరపున విద్యార్థులకు భోజనం పెట్టారు. ఈ క్రమంలో చిన్నారులు అస్వస్థతకు గురికావడంతో ఆందోళన చెందిన వారి తల్లిదండ్రులు, తండావాసులు బుధవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి టీచర్‌తో వాగ్వివాదానికి దిగారు. విశయం తెలుసుకున్న డిడబ్ల్యుఓ నర్మద, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఎస్‌ఐ సతీష్‌గౌడ్‌లు ఆ అంగన్‌వాడీ కేంద్రం వద్దకు చేరుకొని విచారణ జరిపారు. చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే ఉన్న జగదీష్, సానీలతో అధికారులు మాట్లాడి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా హన్మకొండలో చికిత్స పొందుతున్న మరో బాలుడు జస్వంత్ పరిస్థితిని కూడా ఆ ఆసుపత్రి డాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్నారు. తొలుత అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు సిడిపిఓ షోకాజ్ మెమోలు జారీ చేసారు. విచారణ పూర్తయేవరకు ఆయా విధులకు రావద్దని ఆదేశించారు. కేంద్రంలో పాత స్టాకు ఉంచారంటూ తండావాసులు చేసిన ఆరోపణల నేపథ్యంలో డిడబ్ల్యుఓ స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ విచారణతో పాటు ఆసు పత్రుల నుండి నివేదికలు అందిన తర్వాత దాని ని బట్టి

# వైస్ ఎంపిపి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిఫ్లోర్‌లీడర్

నెక్కొండ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన వైస్ ఎంపిపి రామారావు పుండరీకం ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి హాజరై నివాళ్లర్పించి రూ.53వేల రూపాయలను అందించారు. వారి కుటుంబానికి



ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, మాజీ సొసైటి ఛైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రం, మాజీ వైస్ ఎంపిపి దొనికెన సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# సర్కారు బడుల అభివృద్దే లక్ష్యం

గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలను తలపించే విధంగా పాఠశాలల మౌలిక వసతులను తీర్చిదిద్దేందుకే మన ఊరు- మన బడి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని తీగలవేణి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు- మనబడి, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 19.45 లక్షలతో నూతనంగా నిర్మించిన తరగతి గది, టాయిలెట్లు, కాంపౌండ్‌వాల్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ శైలజ, ఎమ్మెఓ శ్రీదేవి, హెచ్‌ఎంలు, ఇంజనీరింగ్ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విభజన హామీల అమలుకు రూపాయి కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వం

నర్సంపేట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై మూడు హామీలను ఇచ్చి బిజెపి అధికారంలోకి వస్తే విభజన హామీలను అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానం చేసి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ యువతకు ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఈ రాష్ట్ర బిజెపి నాయకులు తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర బిజెపి నాయకులు తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా చేతులు ముడుచుకొని నోరులేని మూగజీవుల చేతగాని దద్దమ్మలుగా తమాషా చేస్తున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్న కోపం తోటి రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమని బిజెపి నాయకులు వారి ప్రభుత్వాన్ని ఒప్పించి విభజన హామీలకు నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో విభజన హామీల అమలుపై సిపిఐ పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, జిల్లా నాయకులు అయితే యాకుబ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

# గౌడకార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :



గౌడకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గౌడజనహక్కుల పోరాట సమితి మండలశాఖ అధ్యక్షుడు పాడిశెట్టి వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో అబ్కారీ ఎస్ఐ పద్మకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడ గీతకార్మికులు అనునిత్యం సమస్యలను ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని అన్నారు. జీవో 560ని వెంటనే అమలు చేయాలని గౌడకార్మికులకు మోటారు సైకిల్ వెంటనే అందచేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మూల వెంకటేశ్వర్లు, బండి సోమయ్య, ఉప్పలయ్య, గిరగాని సమనమయ్య, సోమనారాయణ, దామోదర్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులకు సకల వసతుల ఏర్పాటు

## విద్యార్థుల భవితవ్యానికి ప్రభుత్వబడుల ధీమా

## తండాలకు మహర్ధశ వచ్చింది

## రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**దేవరుప్పుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడుతున్నాయని, సర్కారు బడులలో సకల వతసులు ఏర్పాటు అవుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 7289కోట్ల రూపాయలతో చేపట్టిన మన ఊరు మనబడి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండాలో మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.14.90లక్షలతో ఖర్చుచేసి కల్పించిన అధునాతన వసతులను మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన జిల్లాలో మన ఊరు మనబడి పథకం కింద మొదటిసారిగా లక్ష్మణ్‌తండాలో ఆధునీకరించి పాఠశాల ప్రారంబోత్సవం చేసుకుంటున్నామని, విద్యార్థులకు, గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. గొప్పగా చదివిన ఉపాధ్యాయులు సర్కారు బడుల్లో ఉన్నారని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పిల్లల భవితవ్యం తీర్చిదిద్దాలని విజ్ఞప్తిచేశారు. ఎంత డబ్బులు ఖర్చయినా పాఠశాలలు బాగుచేస్తామని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకూడా పెంచాలని, మంచి విద్య అందించాలన్నారు. సాయంత్రం ప్రైవేటు టీచర్లు పెట్టి ట్యూషన్ చెప్పించాలన్నారు. పాఠశాలను ప్రారంభించిన అనంతరం పిల్లలకు ఇంకా ఏమికావాలని మంత్రి అడగడంతో విద్యార్థులు బూటుప్లు, టై, బెల్ట్, బ్యాగ్ కావాలన్నారు. వెంటనే మంత్రి దయాకర్‌రావు వ్యక్తిగతంగా రూ.25వేలు అందచేశారు. పన్నెండేళ్లక్రితం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఇక్కడకు వచ్చానని, అప్పుడు ఈ తండాలు ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాక ప్రతి గ్రామానికి నీళ్లు, కరెంటు వచ్చిందని, వ్యవసాయం పెరిగిందని, తద్వారా భూముల ధరలు కూడా పెరిగాయన్నారు. తండాలు అరవై ఏళ్లలో అభివృద్ధి కానిది ఏడేళ్ళలో అయ్యాయని, అప్పుడు తండాకు వస్తే బోరింగ్‌బాయి బాగుచేయమని అడిగేవారని, నా డబ్బులన్నీ వీటికే ఖర్చు అయ్యేవన్నారు. తండాలకు కనీసం రోడ్లు కూడా సరిగా లేకపోయేవని, ధర్మాపురంలోని ఐదు తండాల్లో రెండుకోట్లు ఖర్చుచేసి మిషన్‌భగీరథ కింద నదీనీళ్లను తెచ్చి ఫిల్టర్‌చేసి మంచినీళ్లు ఇస్తున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తండాలు బాగుపడానడయని, ఎస్టీల రిజర్వేషన్ పదిశాతం చేశారని, సీఎం కేసీఆర్‌ను మనం కాపాడుకోవాలన్నారు. మేనిఫెస్టోలో చెప్పినదానికంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారని కేంద్రం ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినిలు తమ ఆటపాటలు ప్రదర్శించి సంతోషాన్ని వ్యక్తంచేశారు. అనంతరం రూ.20లక్షలతో నిర్మించే జీపీ భవనానికి శంకుస్థాపన చేశారు. బ్యాంక్ లింకేజీ ద్వారా 26సంఘాలకు లబ్ధి చేకూర్చే 3కోట్ల 25లక్షల చెక్కును మహిళలకు అందచేశారు. ఒక్కో సంఘానికి రూ.20లక్షల ఒక్కో సభ్యురాలుకు 4లక్షల లబ్ధి చేకూరనుంది. అనంతరం పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా జరిపే మహాశివరాత్రి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, కలెక్టర్ శివలింగయ్య,అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, మన ఊరు మనబడి ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లాభార్గవి, సుందర్‌రాంరెడ్డి, ఎఎంసీ వైస్‌చైర్మన్ కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ భూక్యవీరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వీరారెడ్డి, స్కూల్‌చైరనమన్ భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## గైర్హాజరు శాతం తగ్గింపునకు చర్యలు

## ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

యాజమాన్యం నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలని, సింగరేణి మనుగడకు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఓసీపీలలో ఉత ్పత్తి ఆశించిన మేరకు చేయలేక పోయామని, అంతే కాకుండా కార్మికులు తరచుగా గైర్హాజర్ అవుతున్నందున నిర్ధేశిత లక్ష్యంకు దూరంగా ఉన్నామన్నారు. గైర్హాజర్ విషయంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికి వారి విధానంలో మార్పు రావటం లేదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిఫ్ట సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్ ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. గత నెల జనవరి మాసంలో భూపాలపల్లి ఏరియాలో 5.08 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా 2.77 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 55 శాతం నమోదు చేయటం జరిగిందని అన్నారు. అదే విధంగా బొగ్గు రవాణా 49 శాతం చేశామని, కేటికే ఓసీపీ 02, కేటికే ఓసీపీ 03లో కలిపి 37.37 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీయటం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో ఏజిఎం జోతి, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ పథకం మిషన్ భగీరథ

## నగర మేయర్ గుండు సుధారాణి

## దేవాదుల ప్రధాన పైప్‌లైన్ మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి

## ధర్మసాగర్ రిజర్వాయర్, ఫిల్టర్ బెడ్లను క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం దేశం గర్వించదగ్గ గొప్ప పథకమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం కింద 2017 సంవత్సరంలో మొట్టమొదటి ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి కరింనగర్ ఎల్ఎండీ నుండి నేరుగా నీటిని తెప్పించి వరంగల్ మహానగరంలోని అండర్ రైల్వేజోన్ ప్రాంతంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుంతున్నారు. బుధవారం ధర్మసాగర్ రిజర్వాయర్, ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్‌ను, అత్యాధునాతన నీటి పరీక్ష ల్యాబ్‌ను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా రిజర్వాయర్ వద్ద నిర్వహించబడుతున్న నీటి శుద్ధీకరణ ప్రక్రియను పరిశీలించి కొనసాగుతున్న తీరును అభినందించి, నీటి నిల్వల నిష్పత్తిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏడాదికి 1.50 టీఎంసీల నీరు అవసరముంటుందని, దేవాదుల ద్వారా గత 5,6 ఏళ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రా వాటర్ సరిపోయిందని రెండు మూడు నెలలుగా దేవాదుల ప్రధాన పైప్‌లైన్ మరమ్మత్తుల వల్ల పంపింగ్ ఆగిపోయిందని, త్వరలోనే పంపింగ్ మొదలవుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేల సహకారంతో వీలైనంత తొందరలోనే తిరిగి పంపింగ్ మొదలు పెడతామని అంతేకాకుండా ప్రస్తుతం ధర్మసాగర్‌లో 250 ఎంసీఎఫ్‌టి (మిలియన్ క్యూబిక్ ఫీట్లు) ఉన్నాయని, ఈ నీరు రెండు నెలలకు సరిపోతుందని మేయర్ అన్నారు. ప్రజలు త్రాగునీటి అవసరాల కోసం భవిష్యత్తులోపక్క ప్రణాళికలు రచిస్తామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈబీఎల్ శ్రీనివాస్ రావు, డి.ఈ సంతోష్, ఏఈ ఆజ్మీరా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవార్ల సేవలో సత్యవతి రాథోడ్

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీ గోవింద రాజులు, నాగులమ్మ ఆలయాలను బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్),ములుగు జిల్లా నూతన ఎస్సీ గౌస్ ఆలంలతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ,వడ్డెలు మంత్రికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవార్ల చీరె సారెలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవార్లను తెలంగాణ రాష్టం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. మంత్రి పర్యటనలో భాగంగా మొదట దొడ్ల గ్రామంలోని సారలమ్మ ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం యూత్ సభ్యులతో మరియు గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండాయి గ్రామంలో ఐటీడీఏ ద్వారా మినీ మేడారం జాతర, అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొండాయి గ్రామంలో జరుగుతున్న మినీ మేడారం జాతర సందర్భంగా గోవింద రాజుల ఆలయం, నాగులమ్మ ఆలయాలను సందర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు, వడ్డెలు జాతర విశిష్టతను తెలుపుతూ బుధవారం సాయంత్రం దొడ్ల గ్రామం నుంచి సారలమ్మ, కొండాయి గ్రామానికి చెరుకుంటారని గురువారం గోవింద రాజుల గుట్ట నుంచి కంక వణంను మరియు గోవిందరాజులు, నాగులమ్మలు జాతర ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఈ స ందర్భంగా భక్తులు అమ్మవార్లను సందర్శించుకొని మొక్కులు చెల్లిచుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా పూజారులు, వడ్డెలు మంత్రిని రాథోడ్‌ను, కలెక్టర్ కృష్ణ ఆధిత్య, పీవో అంకిత్, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌లను ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం కొండాయి గ్రామంలో జాతర జరిగే ప్రాంగణంలో అమ్మవార్లకు మంత్రి సత్యవతి రాథోడ్ కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గిరిజనులతో మమేకమై వారితో పాటు నేలపై కూర్చొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కొండాయి సర్పంచ్ కాక వెంకన్న ,,ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి మూర్తిలు పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కొండాయి గ్రామంలో చెరువు గట్టు తెగి పంటలు ఎండిపోయి పంటల సాగుకునీటి ఎ ద్దడి ని ఎదుర్కొంటున్నామని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అలాగే తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, త్రీఫేజ్ విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం యువకులు సెల్ టవర్ నిర్మించాలని మంత్రిని కోరారు. ఈ సందదర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ 19.5 కోట్ల రూపాయలతో చిన్నబోయిన పల్లి గ్రామం నుంచి ఐలాపూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయని తెలిపారు. రూ. 4కోట్లతో షాపల్లి బ్రిడ్జి పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్టంలోని ప్రతి ఎకరాకు నీరందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో చెరువు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గోవింద రాజుల ఆలయ షెడ్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, మరియు మల్యాల నుంచి మేడారం వెళ్లే రోడ్డుకు రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటన దృష్ట్యా ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీత్ మరియు పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏవో దామోదర్‌స్వామి, సిడబ్ల్యూ ఇఇ హేమలత, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, ములుగు జిల్లా రైతు బంధు సమితి అద్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, బీఆర్ఎస్ మండల అద్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ,ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ములుగు జిల్లా వివిధ శాఖల అధికారులు, అనధికారులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

